Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..






epaper.telanganaveena.com 30 గురువారం జనవరి 2025 సంపుటి :2 సంచిక: 127 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-

## పంచాయితీ ఎన్నికలపై
# కసరత్తు



**ఫిబ్రవరి 2 తరవాత రిపోర్ట్ ఆధారంగా కేబినేట్ చర్చ**

**మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష**

**హైదరాబాద్,జనవరి29(తెలంగాణ వీణ):**

పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసర్తత్తును ముమ్మరం చేసింది. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అయితే కులగణనకు సంబంధించిన నివేదిక ఇప్పటికే పూర్తయిందని తెలుస్తోంది. ఈ లెక్కన బీసీలకు 42 శాతం సీట్లు రిజర్వ్ అయ్యే అవకాశం ఉందని సమాచారం. మగ్ర కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మంత్రులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ స్థాయిలో తెలంగాణ నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే ప్రశంసలు అందుకుందని సీఎం చెప్పారు. సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులకు సీఎం అభినందనలు తెలిపారు.సర్వేకు సంబంధించిన ముసాయిదా నివేదిక సిద్ధమైందని, ఫిబ్రవరి 2వ తేదీ నాటికి కేబినెట్ సబ్ కమిటీకి సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

## కేటీఆర్, హరీశ్‌రావు నా కాలిగోటికి కూడా
# సరితూగరు

**ప్రతిపక్ష హెూదా కోసం కేటీఆర్, హరీశ్‌రావుల మధ్య విభేదాలు**

**పనికిరాని మాటలు మాట్లాడితే సహించను**

**: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**



2లో

## మహా కుంభమేళాలో
# భారీ విషాదం

● తొక్కిసలాటలో కనీసం 20మంది మృత్యువాత ● మౌని అమావాస్యతో భారీగా తరలివచ్చిన భక్తులు ● చీకట్లో ఎటు వెళ్లాల్లో తెలియక గందరగోళంతో ఘటన ● భారీ చెత్తడబ్బాలు కూడా కారణమంటున్న సాక్షులు ● తక్షణం స్పందించిన యూపి ప్రభుత్వం ● అంబులెన్సుల్లో హుటాహుటిన క్షతగాత్రుల తరలింపు

2లో



## ప్రధాని తాగే నీళ్లల్లో
# విషం కలుపుతారా

**ఆప్ నేత కేజ్రీవాల్ తీరుపై మండిపడ్డ మోడీ**

**న్యూఢిల్లీ,జనవరి29(తెలంగాణ వీణ):**

ప్రధాని తాగే నీళ్లలో హరియాణాలోని భాజపా ప్రభుత్వం విషం కలుపుతుందా..? అని మోడీ ప్రశ్నించారు యమునా నదిని ఉద్దేశపూర్వకంగా హరియాణా విషపూరితం చేస్తోందంటూ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దిల్లీ ఎన్నికల వేళ.. ఈ వ్యాఖ్యలు ఆప్, హరియాణాలోని భాజపా ప్రభుత్వానికి మధ్య వివాదానికి దారితీసింది. ఈ నేపథ్యంలో దేశ రాజధానిలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆమ్‌ఆద్మీపార్టీ పై ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. 'దిల్లీ మాజీ ముఖ్యమంత్రి హరియాణా ప్రజలపై అసహ్యకరమైన ఆరోపణలు చేశారు. ఓటమి భయంతో 'ఆపద' (ఆప్) నేతలు ఆందోళన చెందుతున్నారు. హరియాణా, దిల్లీలో నివసించే ప్రజలు ఒకరు కాదా..? హరియాణా ప్రజల బంధువులు దేశ రాజధానిలో లేరా..? తమ సొంత ప్రజలు తాగే నీటిని విషపూరితం చేస్తారా..? హరియాణా పంపుతున్న నీరు దిల్లీలో ప్రతిఒక్కరు వినియోగిస్తున్నారు. అందులో ఈ ప్రధాని కూడా ఉన్నారు' అని కేజ్రీవాల్ వ్యాఖ్యలను మోదీ (ఓనీటతి) తీవ్రంగా ఖండించారు. అలాగే దిల్లీలో కాంగ్రెస్, ఆప్ పాలనపై విమర్శలు చేశారు. 'ఆ రెండు పార్టీలు 25 సంవత్సరాలు దిల్లీని పాలించాయి. కానీ ప్రజల సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి. ట్రాఫిక్ జామ్స్, నీళ్లు నిలవడం, కాలుష్యం.. ప్రతి సమస్యా అలాగే ఉంది. మీ ఓటు మాత్రమే వీటి నుంచి విముక్తి కలిగించగలదు. 11 ఏళ్లపాటు పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేయాలి. 25 సంవత్సరాల భవిష్యత్తు ప్రణాళికను వేయాలి. 25 సంవత్సరాలు ఆ రెండు పార్టీల పాలన చూశారు.

ఇ వ్ ప్ఎ డ ్ ం

మొదటి పేజీ తరువాయి

# పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

ఈ సమావేశానికి రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫిబ్రవరి 2 తరువాత ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉంది. ఈ మేరకు ఓటర్ల జాబితాలను సైతం సిద్ధం చేసిన విషయం తెలిసిందే. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్నాయి. దీంతో పల్లెలకు కేంద్రం నుంచి గ్రాంట్లు రావడం లేదు. త్వరగా ఎలక్షన్లు నిర్వహిస్తే కేంద్రం నిధులు వస్తాయి. ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి రిపోర్టు అందితే.. ఆ నివేదికపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై దానిని ఆమోదిస్తుంది. తర్వాత బీసీ గణనకు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు ఖరారు చేసే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఎలాంటి అడ్డంకులు రాకుండా ఉండేందుకు న్యాయనిపుణులతో రివ్యూ చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రకియను ఫిబ్రవరి రెండో వారంలోగా నిర్వహించాలని నెలాఖరులోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. ఫిబ్రవరి 2లోపు డెడికేషన్ కమిషన్ రిపోర్టు ఇవ్వనుంది. రిపోర్టు వచ్చిన తర్వాత మరోసారి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఫిబ్రవరిలోనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకుంటారని అంతా భావించారు. కానీ పంచాయతీ ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం తర్జన భర్జనకు గురవుతోంది. ఫిబ్రవరి 2 లోపు కేబినెట్ సబ్ కమిటీకి అందిస్తామని డెడికేషన్ కమిషన్ ప్రభుత్వానికి తెలిపింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 2 తరువాత మరోసారి సమావేశమై పంచాయతీ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. రిజర్వేషన్లపై పాత పద్ధతిలోనే వెళ్లాలా లేక న్యాయ స్థానాలలో పెంచుకునే అవకాశం పొందాలా అనేదానిపై సర్కార్ తర్జన భర్జనకు గురవుతోంది. న్యాయ నిపుణుల సలహా మేరకు ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో ఎలక్షన్స్ నిర్వహిస్తామని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు.

మొదటి పేజీ తరువాయి

# పర్యాటకులను ఆకట్టుకునేలా సమ్మక్క-సారలమ్మ జాతర

## జాతరచుట్టూ ఉన్న పర్యాటక ప్రాంతాలతో సర్క్యూట్

## అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు

**హైదరాబాద్,జనవరి29(తెలంగాణ వీణ):**

సమ్మక్క - సారలమ్మ జాతర జరిగే సమయంలో భక్తులు, పర్యాటకులను ఆకర్షించేలా రెవెన్యూ, ఫారెస్ట్, టూరిజం డిపార్ట్‌మెంట్లు సంయుక్తంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్న ఆ యా శాఖల ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ జాతరతో పాటు ఆ సమీప పర్యాటక ప్రాంతాలు, ఆలయాలను కలుపుతూ ఒక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా వారికి సీఎం సూచించారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 10వ తేదీ లోపు పూర్తి టూరిజం పాలసీని సిద్ధం చేయాలని ఉన్నతాధికారులకు ఆయన గడువు విధించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో టూరిజం పాలసీ విధి విధానాలు ఖరారు చేసేందుకు పలు శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ పలు కీలక సూచనలు చేశారు. అందులోభాగంగా దేశ, విదేశాల్లోని బెస్ట్ పాలసీలను అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా పాలసీని రూపొందించాలని చెప్పారు. అలాగే దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా తెలంగాణ టూరిజం పాలసీ ఉండాలంటూ ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎకో, టెంపుల్ టూరిజంపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని ఈ సందర్భంగా వారికి వివరించారు. ఆదిలాబాద్, వరంగల్, నాగార్జున సాగర్ తదితర ప్రాంతాలలో ఎకో టూరిజంను మరింత అభివృద్ధి పరిచేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సింగపూర్ తరహా ఎకో టూరిజం విధానాలను పరిశీలించాలంటూ ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వచ్చే గోదావరి, కృష్ణా పుష్కరాలకు దేశవ్యాప్తంగా భక్తులు, పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలో ఎకో టూరిజంకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉండాలని పేర్కొన్నారు.



మొదటి పేజీ తరువాయి

# మహాకుంభమేళాలో భారీ విషాదం

**ప్రయాగ్‌రాజ్,జనవరి29(తెలంగాణ వీణ):**

గత పక్షంరోజులుగా కోట్లాది మంది వచ్చినా..సాఫీగా సాగిన మహాకుంభమేళాలో అపశృతి చోటుచేసుకున్నది. మౌనా అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంకు చేరుకున్న వేళ తొక్కిసలాట చోటు చేసుకుంది. బుధవారం ఇవాళ తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 20మంది మృతిచెందారని ప్రాథమిక సమచారం. మరో 50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు. అక్కడ పోస్టు మార్టం నిర్వహించిన తరవాత మృతదేహాలను బంధువుకలు అప్పగించనున్నారు. తొక్కిసలాట వల్ల 13 అకాడాలు అమృత స్నానం రద్దు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాళ్లు ప్రకటన జారీ చేశారు. త్రివేణి సంగమంలో తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి ఉదయం సుమారు 70 అంబులెన్సులు చేరుకున్నాయి. దాదాపు మూడు గంటల పాటు తరలింపు పక్రియ జరిగింది. అమావాస్య రోజున స్నానం చేయాలన్న ఉద్దేశంతో.. కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. అధికారులు అంచనా ప్రకారం.. ఇప్పటికే 5 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ పరిసరాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు సాయంత్రం వరకు ఆ సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.మౌని అమావాస్య కారణంగా నెలకొన్న రద్దీతో తొక్కిసలాట ఘటన చోటుచేసుకొని పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అనేకమంది గాయపడ్డారు. ఆ భయానక క్షణాలను కొంతమంది ప్రత్యక్ష సాక్షులు మీడియాతో పంచుకున్నారు. విపరీతమైన రద్దీ వల్ల ఎటు వెళ్లాలో తెలియక గందరగోళ పరిస్థితి నెలకొందని తెలిపారు. చీకట్లో కన్పించని చెత్త బుట్టలు కాళ్లకు తగలడంతో చాలామంది కింద పడిపోయారని పేర్కొన్నారు. 'తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మౌని అమావాస్య నేపథ్యంలో త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు చేసేందుకు ఒక్కసారిగా భక్తులు బయల్దేరారు. తలపై పెద్దపెద్ద లగేజీలతో భక్తులు తరలివచ్చారు. అయితే, ఎటునుంచి వెళ్లాలి.. ఎక్కడ స్నానమాచరించాలన్న దానిపై ఎవరికీ అవగాహన లేదు. పైగా.. యాత్రికుల కోసం ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఇనుప చెత్త డబ్బాలను ఏర్పాటుచేశారు. చిమ్మచీకట్లో అవి ఎవరికీ కన్పించలేదు. దీంతో వాటికి తగిలి చాలామంది కింద పడిపోయారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది' అని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. చెత్త డబ్బా తగిలి తాను కూడా కింద పడిపోయాయని, ఎలాగోలా అక్కడినుంచి కుటుంబంతో బయటపడ్డానని చెప్పారు. వేరే భక్తులను కాపాడే క్రమంలో స్వల్పంగా గాయపడినట్లు వివరించారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ.. 'ఈ ప్రాంతం నుంచి బయటకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. దానివల్లే పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. చాలామంది మా కళ్ల ముందే కింద పడిపోయారని తెలిపారు. త్రివేణి సంగమానికి కిలోమీటరు దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. భక్తులంతా సంగమం ప్రధాన ఘాట్ వద్దే స్నానాలు చేసేందుకు యత్నించగా ఆ మార్గంలోని బారికేడ్లు విరిగి తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే, మృతుల సంఖ్యపై యూపీ సర్కారు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. తొక్కిసలాట ఘటనతో త్రివేణి సంగమం వద్ద కొంతసేపు పుణ్య స్నానాలను నిలిపివేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత పునరుద్ధరించారు. మౌని అమావాస్యను పురస్కరించుకొని భక్తులు పెద్దఎత్తున ప్రయాగ్‌రాజ్ కు చేరుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 9 గంటల వరకు దాదాపు 3 కోట్ల మంది పుణ్య స్నానమాచరించినట్లు అధికారులు తెలిపారు. 12 పూర్ణ కుంభమేళాలతో సమానమైన మహా కుంభమేళాను 144 ఏళ్లకోసారి నిర్వహిస్తారు. అందుకే ఈసారి భక్తుల తాకిడి విపరీతంగా ఉంది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు కొనసాగనుంది. ఇప్పటివరకు 20 కోట్ల మందికి పైగా భక్తులు కుంభమేళాను దర్శించుకొని పుణ్య స్నానాలు ఆచరించారు.

# పిజి వైద్య విద్యలో స్థానిక కోటా రద్దు

## ఎక్కడైనా చదువుకునే అవకాశం ఉండాల్సిందే

## స్థానికత రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం వ్యాఖ్య

**న్యూఢిల్లీ,జనవరి29(తెలంగాణ వీణ):**

వైద్యవిద్యలో నివాస ఆధారిత కోటాను సుప్రీంకోర్టు రద్దు చేసింది. రాష్ట్ర కోటా కింద పీజీ సీట్ల కేటాయింపులో అనుసరిస్తున్న ఈ పద్ధతి రాజ్యాంగ విరుద్ధమని స్పష్టంచేసింది. ఈ మేరకు బుధవారం ముగ్గురు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇచ్చింది. 'మనకు దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు ఉంది. దేశంలోని ఏ విద్యాసంస్థలోనైనా చదువుకునే హక్కును రాజ్యాంగం ప్రసాదించింది. మనమంతా భారత్ భూభాగంలో నివసిస్తున్నాం కాబట్టి ఏ ప్రావిన్స్, ఏ రాష్ట్ర నివాసం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. ఉద్యోగం, వ్యాపారం చేసుకోవడానికి దేశంలో ఎక్కడైనా ఉండే హక్కు ఉంది. అలాగే చదువుకునే హక్కు కూడా' అని ధర్మాసనం వెల్లడించింది. నిర్దిష్ట రాష్ట్రంలో నివసించేవారి విషయంలో రిజర్వేషన్ల గురించి ఆలోచించవచ్చుని, అయితే అది అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల వరకే అని వ్యాఖ్యానించింది. ఆ తర్వాత ఉన్నతవిద్యా కోర్సుల విషయంలో నివాస ప్రాంతాన్ని ప్రాతిపదికగా తీసుకుంటే.. ఆర్టికల్ 14ను ఉల్లంఘించినట్లే అవుతుందని పేర్కొంది. అయితే ఇప్పటికే జారీ అయిన నివాస ఆధారిత రిజర్వేషన్లకు ఈ తీర్పు వర్తించదని పేర్కొంది. పీజీ మెడికల్ కోర్సులకు నివాస ఆధారిత రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని గతంలో పంజాబ్-హరియాణా కోర్టు తీర్పు ఇచ్చింది. దీనిని పలువురు సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. ఇద్దరు సభ్యుల ధర్మాసనం హైకోర్టు తీర్పును సమర్థించింది. అయితే కేసు ప్రాముఖ్యత దృష్ట్యా దానిని ముగ్గురు సభ్యుల ధర్మాసనానికి సిఫారసు చేసింది. ఈక్రమంలోనే తాజా తీర్పు వెలువడింది.

# అరవింద్ కేజ్రీవాల్‌కు సమన్లు

## యమున విషపూరిత వ్యాఖ్యల్యపై కేసు

**చండీగఢ్,జనవరి29(తెలంగాణ వీణ):**

ఆమ్‌ఆద్మీ పార్టీ చీఫ్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు హరియాణా కోర్టు సమన్లు జారీ చేసింది. దిల్లీకి నీటి సరఫరాను అడ్డుకొనేందుకు హరియాణా పాలకులు యమునా నదిని విషపూరితం చేశారంటూ దిల్లీ ఎన్నికల వేళ ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలపై రాజకీయ దుమారం చెలరేగింది. దీంతో కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై హరియాణా ప్రభుత్వం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదైంది. యమునా నది నీటిని విషపూరితం చేసినట్లు కేజ్రీవాల్ ఉద్దేశపూర్వకంగానే చేసిన అసత్య వ్యాఖ్యలతో అక్కడి ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్‌కు హరియాణా కోర్టు సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి 17న కోర్టులో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఆ రోజు విచారణకు హాజరు కాకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ సోనిపట్‌లోని చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు నోటీసులు జారీ చేసింది. కేజ్రీవాల్ తన ఆరోపణల వెనుక ఉన్న కారణాలను వివరించాలని, హరియాణా ప్రభుత్వం యమునా నది నీటిని విషపూరితం చేస్తుందన్న వాదనలను ధ్రువీకరిస్తూ నివేదిక ఇవ్వాలని అడిగినట్లు సమాచారం. అంతకుముందు కేజ్రీవాల్ వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యమంటూ హరియాణా మంత్రి విపుల్ గోయల్ తీవ్రంగా స్పందించారు. 'కేజ్రీవాల్ మా ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ఆరోపణల వల్ల హరియాణా, దిల్లీ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఆయన నిరాధార ఆరోపణలు చేస్తుంటే మేము ఊరికే విడిచిపెట్టం. దీనిపై తగిన చర్యలు తీసుకుంటాం. కేజ్రీవాల్ మాటలు అవాస్తవమని నిరూపిస్తాం' అని మండిపడ్డారు. ఇదిలా ఉండగా.. దిల్లీ సరిహద్దుల్లో హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నదిలో నీటిని తాగారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్ని భయానికి గురిచేసేలా కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకర మన్నారు. తాను ఈరోజు యమునా నది వద్ద నీరు తాగినట్లు తెలిపారు. సీఎం నయాబ్ సింగ్ నీరు తాగినట్లు ఉన్న వీడియోను 'ఎక్స్'లో పోస్టు చేసిన కేజ్రీవాల్.. ఆ నీరు విషపూరితంగా ఉండటంతో నయాబ్ సింగ్ సైనీ నీటిని తాగినట్లు నటించి.. ఆ తర్వాత ఆ నదిలోనే ఉమ్మేశారని పేర్కొన్నారు. అమ్మోనియా కాలుష్యంతో యమునా నదిలో నీరు దిల్లీ ప్రజల ప్రాణాలకు ప్రమాదకరమని తాను చెబితే.. తనపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని బెదిరించారన్నారు. తాము తాగలేని అదే విషపూరిత నీటిని దిల్లీ ప్రజలకు ఇవ్వాలని వారు కోరుకుంటున్నారు.. ఎప్పటికీ అలా జరగనివ్వనని పేర్కొన్నారు.

# పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

## ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్.. 27న ఎన్నికలు

**హైదరాబాద్,జనవరి29(తెలంగాణ వీణ):**


తెలంగాణలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడించనున్నారు. తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. వరంగల్, ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్-నిజామాబాద్, ఆదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ -నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇక ఈ జిల్లాల్లో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. మెదక్ -నిజామాబాద్- ఆదిలాబాద్ - కరీంనగర్ గ్రాడ్యుయేట్ స్థానం నుంచి ప్రస్తుతం జీవన్ రెడ్డి(కాంగ్రెస్) కొనసాగుతున్నారు. మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ టీచర్ స్థానం నుంచి కూర రఘోత్తం రెడ్డి, వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ స్థానం నుంచి అలుగుబెల్లి నర్సి రెడ్డి కొనసాగుతున్నారు. ఈ ముగ్గురి పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగియనుంది.

ఎన్నికల షెడ్యూల్ ఇలా ఉంది. నోటిఫికేషన్ విడుదల ఫిబ్రవరి 3న వెలుబనుండగా, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఫిబ్రవరి 10,నామినేషన్ల పరిశీలన ఫిబ్రవరి 11, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఫిబ్రవరి 13 వరకు ఉంటుంది. పోలింగ్ ఫిబ్రవరి 27 (ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు) జరుగుతాయి. ఓట్లను మార్చి 3వ తేదీని లెక్కించి విజేతలను ప్రకటిస్తారు.

# నిర్మల్ జిల్లా లో దుమారం రేపిన కలెక్టర్ సిసి రాస లీలలు అడ్డంగా దొరికిన సిసి రాకేష్

**తెలంగాణ వీణ న్యూస్ నిర్మల్ బ్యూరో జనవరి, 29.**

నిర్మల్ జిల్లా నిర్మల్ మండలం ఎల్లపల్లి గ్రామ శివారులో గల అపర్ణ టౌన్షిప్ లోని ఒక ఇంటిలో ఒక వివాహిక యువతితో సిసి రాకేష్ రాస లీలలు వెలుగులోకి వచ్చాయి. వివాహిక యువతి తో వ్యభిచారం చేస్తూ కలెక్టర్ సిసి ఇందూరి రాకేష్, అడ్డంగా దొరికాడు. వివరాల ప్రకారంఇరుగుపొరుగు వారు వివాహిక యువతి ఇంట్లో రాకేష్‌ను చూసి బయటి నుంచి గడియ పెట్టి స్థానిక జర్నలిస్టులకు సమాచారం అందించారు. జర్నలిస్టులు అక్కడికి చేరుకోగా, తన తెలివితక్కువ పనికి సిగ్గుపడకుండా,





రాకేష్ ఇంటి కిటికీ వద్దకు వచ్చి జర్నలిస్టులతో వాదించడమే కాకుండా తీవ్ర పరిణామాలుంటాయని బెదిరించాడు. అనంతరం రాకేష్ ఇంటి వెనుక నుంచి పరారయ్యాడు. ఇంతలో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసులు ఆ వివాహిక యువతిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## కేటీఆర్, హరీశ్‌రావు నా కాలిగోటికి కూడా

# సరితూగరు

**హైదరాబాద్,జనవరి29(తెలంగాణ వీణ):**

బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావులపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బుధవారం గాంధీభవన్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్, హరీష్ రావులు తన కాలి గోటికి కూడా సరిపోరని, కేటీఆర్ పనికిరాని వ్యక్తి అని, పనికి రాని మాటలు మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ ఉన్నరా.. బండి సంజయ్ ఉన్నరా.. అని ప్రశ్నించారు. గద్దర్‌కు అవార్డ్ ఇస్తే తప్పేంటని నిలదీశారు. కాంగ్రెస్ మీటింగ్‌లో పల్లీలు, ఐస్ క్రీంలు అమ్ముకునేంత మంది కూడా కేటీఆర్ మీటింగ్‌కు రాలేదని ఎద్దేవా చేశారు. నల్లగొండలో టీ హాబ్‌కు తాళం వేసిందే కేటీఆర్ అని అన్నారు. కేటీఆర్‌పై ఉన్న అవినీతి ఆరోపణలు తనపై లేవని అన్నారు. కేసీఆర్ లా తాను ఎలక్షన్, కలెక్షన్ చేయలేదన్నారు. ప్రతిపక్ష నేత పదవి కోసం హరీష్ రావు, కేటీఆర్ కత్తులతో పొడుచుకుంటున్నారన్నారు. ప్రతిపక్ష నేతగా భట్టి పాదయాత్ర చేసి, ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారని, కేసీఆర్ బడ్జెట్ సెషన్‌కు వస్తారో.. రారో చెప్పాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గాంధీ భవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. చాల రోజుల గ్యాప్ తర్వాత ముఖాముఖీ కార్యక్రమం జరుగుతోంది. ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తల నుండి మంత్రి వినతి పత్రాలు స్వీకరిస్తున్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం గాంధీ భవన్‌కు చాలా మంది వస్తున్నారు. కాగా తెలుగు సినీ ఇండస్ట్రీకి తమ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం డబ్బింగ్ థియేటర్ నిర్వాహకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సినీ కళాకారులు, కార్మికుల శ్రేయస్సుకు నిరంతరం కృషి చేస్తున్నామని, వారికి ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన వద్దకు వచ్చి పరిష్కరించుకోవచ్చన్నారు. దేశంలోనే తెలుగు సినీ పరిశ్రమకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని, వాటిని మరింతమెరుగుప్పుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. సినిమా ఇండస్ట్రీని మరింత విస్తరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. త్వరలోనే వాటి వివరాలను వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేంద్ర, సినీ నిర్మాతల మండలి ప్రెసిడెంట్ దామోదర్ ప్రసాద్, తెలంగాణ ఫిలిం ఛాంబర్ సెక్రటరీ అనుపమ రెడ్డి, ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్, నల్గొండ డీసీఎంఎస్ చైర్మన్ బొల్లా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో వందో రాకెట్ ప్రయోగం

## దేశానికి గొప్ప విజయం : హరీశ్‌రావు

**హైదరాబాద్,జనవరి29(తెలంగాణ వీణ):**

ఇస్రో వందో ప్రయోగం విజయవంతంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో వందో రాకెట్ ప్రయోగం భారతదేశానికి ఒక గొప్ప విజయమని ప్రశంసించారు. జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్.. ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిందని తెలిపారు. ఎన్వీఎస్-02 ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ అని.. దీంతో మన సైంటిస్టుల ప్రతిభ అని పేర్కొన్నారు. దేశానికి గర్వకారణమైన రోజు ఇవాళ అని హరీశ్‌రావు ప్రశంసించారు. భారత నావిగేషన్ వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు(నావిగేషన్, ముఖ్యంగా నౌకాయానం) అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్వీఎస్-01 ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగనతల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహపు నావిగేషన్‌ను వాడుకోవచ్చని ఇస్రో తెలిపింది.

# బిజెపిలో ఉన్న విభేదాలతో గద్దర్ ప్రతిష్టతకు భంగం: మాజీ మంత్రి జోగు రామన్న ఫైర్

**తెలంగాణ వీణ న్యూస్ ఆదిలాబాద్ :**

తెలంగాణ వాసి ప్రజాయుద్ధనౌక గద్దర్ కు పద్మశ్రీ అవార్డుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వాక్యాలను ఉపసంహరించుకోవాలని పద్మశ్రీ అవార్డు ఎంపిక విషయంలో బిజెపి నాయకుల ద్వంద వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీమంత్రి జోగురామన్న అన్నారు.పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ప్రజా యుద్ధ నౌకగా కీర్తి గడించిన గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఇచ్చే ప్రసక్తే లేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అంటే బీజేఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ మరో రకంగా మాట్లాడుతున్నారన్నారు.దేశవ్యాప్త గుర్తింపు సాధించిన గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఇవ్వబోమనడంబిజెపి పార్టీలో నాయకుల మధ్య సఖ్యత లేదని,వారి మధ్య ఉన్న విభేదాలను బయట పడుతున్నాయన్నారు.బిజెపిలో పొంతన లేకుండా మాట్లాడుతున్న ఆడియోలను,వీడియోలను మీడియా ముందు ప్రవేశపెట్టారు.పద్మశ్రీ అవార్డు అనేది బిజెపి నుంచి ఇస్తున్న అవార్డు కాదని,ఇది జాతీయ అవార్డు అని పేర్కొన్నారు.జననాట్యమండలి ద్వారా ప్రజలను చైతన్యపరచిన ఘనత గద్దర్ కు దక్కుతుందన్నారు.చాలా సభల్లో ఆయనను బిజెపి నాయకులే అభినందించారని గుర్తు చేశారు.ఇకనైనా ద్వంద్వ వైఖరి మాని సమాజాన్ని ప్రభావితం చేస్తున్న వ్యక్తులకు పురస్కారాల కేటాయింపు లో ప్రాధాన్యం ఇవ్వాలని,గద్దర్ వంటి వారిపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఇజ్జగిరి నారాయణ,మెట్టు ప్రహల్లాద్,బట్టు సతీష్,కదదరపు దేవదాస్,అడప తిరుపతి,అసిఫ్,అశోక్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ వీణ

తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి

8328209811

# మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన మాస్టర్ మైండ్స్ స్కూల్స్ అధినేతలు

**తెలంగాణ వీణ/నాచారం:**

విదేశాల్లో పర్యటించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు ను మాజీ సైనికుడు, యూత్ కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి సంతోష్ రెడ్డి, మాస్టర్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అధినేతలు సుధాకర రెడ్డి, హరిబ్రహ్మం, రామకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, అభిజిత్, భాను ప్రకాష్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించినట్లు తెలిపారు. విదేశీ పర్యటనలో అనేక ముఖ్యమైన కంపెనీ లతోఒప్పందాలు కుదుర్చుకుని, రాష్ట్ర అభివృద్ధికి గర్వకారణం అన్నారు. విదేశీ పర్యటనలో భాగం గా మొత్తం 1,78,950 కోట్ల పెట్టుబడుల ను తెలంగాణ రాష్ట్రానికి ఆకర్షించడమే కాకుండా 49,500 ఉద్యోగాల భరోసాను కూడా సాధించారని మంత్రి శ్రీధర్ బాబును కొనియాడారు. ఈ పెట్టుబడుల ద్వారా తెలంగాణ రాష్ట్రం ప్రపంచ ఆర్థిక ప్రాధాన్యత కలిగిన అగ్రరాజ్యాలలో బహుళ జాతి కంపెనీల తో భాగ స్వామ్యం గా మారింది అన్నారు. ఈ పర్యటనలో ఎన్నో ప్రముఖ కంపెనీ ల ప్రతినిధులతో మం త్రి సమావేశమై, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనువైన పరిస్థితుల గురించి వివరి స్తూ, పారదర్శకతతో కూడిన పాలన, అవలంబ నీయమైన విధానాలను చూపించారు అని తెలిపారు. మంత్రి స్వదేశానికి, స్వరాష్ట్రానికి తిరిగి వచ్చిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, ఈ ఘనతను అభినందిస్తూ సత్కరించామని అన్నారు. విజయవంతమైన పర్యటన తెలంగాణ రాష్ట్రానికి ఒక కొత్త మార్గదర్శకంగా నిలవడం తథ్యం అన్నారు.



# నేడు తార్నాకలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం.

## ఐఖ్యతతో సేవ చేద్దాం రండి-ఎన్సిసిఎ

**తెలంగాణ వీణ/తార్నాక:**

ఐఖ్యతతో సేవ చేయడానికి క్రైస్తవ సంఘాలు అన్ని ఏకతాటిపైకి రావాలనీ నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్(ఎన్సిసి) అధ్యక్షులు బిషప్ సంజయ్ ఆనంద్, ప్రధాన కార్యదర్శి బక్క ఏలియా పిలుపునిచ్చారు. ఈ మేరకు తార్నాకలో బుధవారం ఎన్ సిసి సన్నాహక సమావేశం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గురువారం (ఈ నెల 30న) తార్నాకలోని మర్రి కృష్ణా హాల్లో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైయ్యే ఈ సమావేశానికి గ్రేటర్ హైదరాబాద్ తో పాటు తెలంగాణ జిల్లాల నుంచి క్రైస్తవ సంఘాల ప్రతినిధులు హాజరైతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నికతో పాటు భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తామన్నారు. కావునా క్రైస్తవ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ డిపార్టుమెంట్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, లీగల్ సెల్ ప్రతినిధి ఉపేందర్,కల్చరల్ విభాగం అధ్యక్షులు గొంగళ్ల సునీల్, రీజినల్ కోఆర్డినేటర్ పొలెపాక డానియేల్, సెక్రటరీ బొల్లం సునీల్, మహిళా అధ్యక్షురాలు రిబ్కా, ఎస్తేర్రాణి, రెవరెండ్ సుదర్శన్ పాస్టర్, విజయ్, అనీల్, భూషణం తదితరులున్నారు.



G9 TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# ఘనంగా మన్నె సుబ్రమణ్యం జయంతి వేడుకలు...

## రక్తదానం, అన్నదాన కార్యక్రమాలు...

**తెలంగాణవీణ, కుషాయిగూడ**



ప్రముఖ పారిశ్రామికవేత్త, కీర్తిశేషులు మన్నె సుబ్రమణ్యం 56వ జయంతి సందర్భంగా బుధవారం కుషాయిగూడ పారిశ్రామిక వాడలో మన్నె సుబ్రమణ్యం చారిటబుల్ ట్రస్టు , మిత్ర మండలి ఆధ్వర్యంలో రక్తదానం, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక నిరుపేద కుటుంబం నుండి వచ్చిన మన్నె సుబ్రమణ్యం, అట్టడుగున ఉన్న ఎందరో పేద ప్రజలకు ఆర్థిక సహాయం చేసి, విద్య, వైద్యం, విదేశీచదువులకు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న వ్యక్తి మన్నె సుబ్రమణ్యమని పలువురు నేతలు ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయసాధనకు మన్నె సుబ్రమణ్యం చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని మన్నె సుబ్రమణ్యం కుమారుడు నాగ ఫణీంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు మాట్లాడుతూ అంచెలంచెలుగా ఎదిగి ఎన్నో పరిశ్రమలు స్థాపించి ఎందరికో సహాయం చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, ఆయన పేరు, ఆయన ఆశయాలను నిలబెడుతూ మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మన్నె సుబ్రమహ్మమణ్యం జయంతిని పురస్కరించుకొని ఆయన అభిమానులు, ఆత్మీయులు, మిత్రులు, మన్నే సుబ్రహ్మణ్యం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కుటుంబ సభ్యులతో కలిసి జన్మదిన వేడుకలు కుషాయిగూడ ఇండస్ట్రియల్ క్యాంటీన్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్, ఉస్మానియా బ్లడ్ బ్యాంక్, తలస్మియా బ్లడ్ బ్యాంక్ ద్వారా నిర్వహించిన రక్తదాన శిబిరాలలో సుమారు 400 మంది రక్తదానం చేశారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి పంపిణీ చేశారు. వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, హనుమంత్ రెడ్డి, పాపారావు, ఎస్ వాసు, రాంబాబు, టి జి కే మూర్తి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆదర్శంగా మన్నె సుబ్రమణ్యం ప్రస్థానం...

### సేవా కార్యక్రమాలతో

### అందరి మన్ననలు..

### భీమవరం నుంచి నగరానికి....



స్వర్గీయ మన్నె సుబ్రహణ్యం కార్మికుడి స్థాయి నుంచి ఎదుగుతూ ప్రముఖ పారిశ్రామికవేత్తగా పేరు సంపాదించుకున్నారు. ఆయన ప్రముఖ పారిశ్రామికవేత్తగా నిలిచేందుకు సుమారు 34 సంవత్సరాలు పట్టుదలతో శ్రమించిన తీరు ఆదర్శనీయం. తాను పారిశ్రామికవేత్తగా సంపాదించిన సంపాధనలో కొంత నలుగురికి ఉపయోగపడేలా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ తెలుగు రాష్ట్రాలలో తనదైన శైలీని చాటుకున్నారు. అన్నా అంటే నేనున్నానంటూ పలువురికి చేయూతనిచ్చి ప్రొత్సహించారు. కుషాయిగూడ, చర్లపల్లి, బోగారం, ఈసీఐఎల్ తదితర ప్రాం తాలతో మన్నె సుబ్రమణ్యం అంటే మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు మన్నే . భీమవరం గునుపూడి గాంధీనగర్ కు చెందిన మన్నె సుబ్రహ్మణ్యం 1989లో ఉపాధి కొసం నగరానికి వచ్చారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన మన్నె సుబ్రహ్మణ్యం కుషాయిగూడ పారిశ్రామిక వాడలోని ఓ ప్రైవేటు కంపెనీలు కా ర్మికుడిగా చేరారు. మూడేళ్ల పాటు కార్మికుడిగానే పనిచేస్తుండగా కంపెనీ మూసివేశారు. దీంతో మన్నే సుబ్రమణ్యం సొంతంగా 1993లో విజయ కళ ప్లేటింగ్ కంపెనీని స్థాపించాడు. అనంతరం 1995లో ప్రగతి ఫ్యా బ్రికేషన్ పేరుతో స్టీల్ మెటల్ ఫ్యాబ్రికేషన్ స్థాపించారు. టెలికాం రంగంలో మంచి భవి ష్యత్ ఉందని గ్రహించిన మన్నె సుబ్రహ్మణ్యం.. 2010లో చర్లపల్లి పారిశ్రామికవాడలో మన్నే ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో టెలికం టవర్స్ తయారీ పరిశ్రమను స్థాపించారు. అప్పటినుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ వందల మంది కార్మికులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారు. 2007లో టెలికం టవర్స్కు ఉపయోగపడే జింక్ గ్యాలరీసింగ్ మరోపరిశ్రమను కీసర మండలం బోగారంలో స్థాపించారు. దినదినాభివృద్ధి సాధిస్తూ ఎంపవర్ ఇన్ఫోటెక్ ఇండియా లిమిటెడ్ సంస్థను స్థాపించి వందలాధి మంది కార్మికులకు ఉపాధి అవకాశాలను కల్పించారు. మరో వైపు వైద్యరంగంలోకి ప్రవేశించి ఇసీఐఎల్ చౌస్తాలోనే 'జీనియ హాస్పటల్' ను ఏర్పాటు చేశారు. పారిశ్రామిక వెత్తగా ఎదుగుతూ విస్తృతంగా తనదైన శైలీలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరి మన్ననలు పొందాడు. టీడీపీ నాయకుడిగా గుర్తింపు పొందాడు, కమ్మ సామాజిక వర్గానికి చెందిన మన్నె సుబ్రహ్మణ్యం టీడీపీ అధినేత ఎన్టీఆర్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి వీరాభిమాని, ప్రముఖ పారిశ్రామికవేత్తగా ఎదిగినప్పటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవాడు. పార్టీలకతీతంగా అన్ని పార్టీల రాజకీయ నాయకులతో... సత్సంబంధాలు కొనసాగిస్తూ అందరి మన్ననలు పొందాడు. 2024 డిసెంబరు 24న గుండెపోటులో మృతి చెందాడు

# కాంట్రాక్ట్ అధ్యాపకులకు బేసిక్, డీఏ, హెచ్ఆర్ఏతో కూడిన స్కేలును అమలు చేయాలి

## కాంట్రాక్టు అధ్యాపకులు సీమర్ల విజేందర్ రెడ్డి




**తెలంగాణ వీణ/ఓయూ:**



అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు బేసిక్, డీఏ, హెచ్ఆర్ఏతో కూడిన స్కేలును అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు ప్రొఫెసర్ అసోసియేషన్ వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీలోని ఎన్సిసి గేట్ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంట్రాక్టు అధ్యాపకులు సీమర్ల విజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో 1400 మంది పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు జాబ్ సెక్యూరిటీతో కూడినటువంటి బేసిక్, డీఏ, హెచ్ఆర్ఏ తో కూడిన స్కేల్ ను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత ఇవ్వాలని కాంట్రాక్ట్ అధ్యాపకులం గత రెండు సంవత్సరాలుగా వివిధ రకాలుగా పోరాటాలు చేసిన ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మమ్మల్ని రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి మభ్యపెట్టి మోసగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేస్తామని మేనిఫెస్టోలో పెట్టిందని సంవత్సరం పూర్తయిన ఇప్పటి వరకు ఊసే ఎత్తడం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. త్వరలోనే బేసిక్, డిఏ, హెచ్ఆర్ఏ తో కూడిన స్కేల్ ను అమలు చేయాలని లేని పక్షంలో యూనివర్సిటీలను అన్నింటిని షట్ డౌన్ చేసి మరో తెలంగాణ ఉద్యమం లాగా నిరవదిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.



30 గురువారం జనవరి 2025
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..



# కాప్రాలో ఆగని అక్రమ నిర్మాణాలు..

## అదనపు అంతస్తులు -పెంట్ హౌస్ నిర్మాణాలు..

# పట్టించుకోని అధికారులు...



**తెలంగాణవీణ, కుషాయిగూడ**

కాప్రా సర్కిల్ పరిధిలోని పలు కాలనీల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాఅధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. కాప్రా, ఏఎస్ రావునగర్, చర్లపల్లి , మీర్పేట్ హెచ్బీకాలనీ, మల్లాపూర్ డివిజన్ ల పరిధిలో విచ్చల విడిగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల అండదండలతోనే అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది కనుసన్నల్లోనే నిర్మాణాలు విచ్చల విడిగా వెలుస్తున్నాయి. వాసవిశివనగర్ , పద్మశాలీటౌన్ షిప్, ఎఎస్ రావునగర్, కాప్రాలోని పలు కాలనీల్లో తీసుకున్న అనుమతులకు చేపడుతున్న నిర్మాణాలకు ఏలాంటి పొంతన లేకుండా చేపడుతున్న అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. అయితే సిబ్బంది మాత్రం నోటీసులిచ్చామంటూ చేతులు దులుపుకుంటూ అక్రమార్కుల పక్షన నిలుస్తున్నారని ఆరోపనలున్నాయి. అనుమతులు లేకుండానే బారీ షెడ్లు నిర్మాణం పూర్తి చేసుకున్నాపట్టించుకోవటం లేదు. సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న నిర్మాణాలపై పర్యవేక్షణ లోపించడంతో నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.







# స్థానికులకు వెజిటేబుల్స్ పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకుడు అనిల్

**తెలంగాణ వీణ, మహబూబాబాద్ జిల్లా :**

డోర్నకల్ ప్రజలకు సహాయం చేయడంలో ఎంతో ఆనందం ఉందని పట్టణ కాంగ్రెస్ నాయకుడు మల్లం అనిల్ అభిప్రాయపడ్డారు.బుధవారం పురపాలక పదో వార్డు స్థానికులకు కొన్ని రోజులకు సరిపడ వెజిటేబుల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ. గత నాలుగేళ్ల క్రితం కరోనా కష్టకాలంలో పేద,నిరుపేదలకు ఆహారం,నిత్యవసర సరుకులు అందించినట్లు తెలియజేశారు.ప్రస్తుతం సాధ్యమైనంత వరకు కూరగాయలు అందజేసినట్లు ఆయన తెలిపారు.ప్రజా అవసరాలకు అనుగుణంగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.దీంతో సోదరీ సోదరీమణులు కృతజ్ఞతలు తెలిపారు.




# బంజారాల గోర్ బొలిభాషను అధికారిక భాషగా గుర్తించాలి....

**తెలంగాణ వీణ/ఓయూ:**

భారతదేశంలో 18కోట్ల జనాభా కలిగిన బంజారాల గోర్ బొలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లోచేర్చి అధికారిక భాషగా గుర్తించాలని గిరిజన విద్యార్థి సంఘనాయకులు డిమాండ్ చేశారు.బంజారాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 12న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న మహాధర్నా వాల్ పోస్టర్ ను ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఓయూజేఏసీ చైర్మెన్,గిరిజన చైతన్య వేదిక అధ్యక్షుడు,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కరాటే రాజు నాయక్ హాజరై మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి జాతీయ సెలవు దినంగా ప్రకటించాలన్నారు.సేవాలాల్ జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు రూ.వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలను నిర్వహించాలని కోరారు.ఎస్సీ బీసీ కమిషన్ల మాదిరిగా రాష్ట్రంలో బంజారా కమిషన్ ఏర్పాటు చేయాలని,హిందువుల ఆరాధ్య దైవం,తిరుపతిలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం పరిధిలోని హథీరాం బాపు ఆస్తులు కాపాడటంతో పాటు టీటీడీ బోర్డులో బంజారాలకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు ఇందల్ రాథోడ్,వెంకట్ బంజార,లోకేశ్ నాయక్,రాజ్ కుమార్ నాయక్,రమేశ్ నాయక్,శ్రీనివాస్ నాయక్, రవీందర్ నాయక్,సుధీర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ కప్ 2025 బ్రోచర్ ఆవిష్కరణ....

**తెలంగాణ వీణ/ఓయూ:**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కేసీఆర్ కప్ 2025 బ్రోచర్ ను ఉస్మానియా యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో విద్యార్థి నాయకులు బుధవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సరైన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.క్రికెట్ టోర్నమెంట్ కు రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు,యువకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.టోర్నమెంట్ నిర్వాహకుడు కొంపెల్లి నరేశ్ మాట్లాడుతూ ప్రతీ ఏటా నిర్వహించిన విధంగానే ఈ ఏడాది సైతం కేసీఆర్ కప్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన జట్టుకు ముప్పై వేల రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోఫీ,ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు పధి వేలనగదు బహుమతి అందజేస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు కోతి విజయ్,నవీన్ గౌడ్,మంతెన మధు,పవన్ కుమార్,అర్జున్, రాజేశ్,సందీప్, భరత్,సురేశ్,మల్లేశ్,పృథ్వీ,బస్వరాజ్,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.




# ఏబీవీపీ ఖేలో భారత్ క్రీడోత్సవంలో భాగంగా సీతాఫలమండి లో ఘనంగా ఆటల పోటీలు ప్రారంభం

**తెలంగాణ వీణ/ఓయూ:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యానగర్ జిల్లా సీతాఫలమండి లో ఆటల పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్ గారు కార్యక్రమాన్ని ప్రారంభించారు వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద,సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగానే ఉస్మానియా యూనివర్సిటీ లో కూడా 27 నుండి 31 వరకు ఈ పోటీలు జరుగుతున్నాయన్నారు.ఈ అభియాన్ యొక్క ముఖ్య ఉద్దేశం యువకులను మానసికంగా మరియు శారీరకంగా దృఢపరచడం అన్నారు అందుకే విద్యార్థులను మైదానాలకు మరల్చుతున్నామన్నారు. ప్రస్తుత సమాజంలో యువకులు,విద్యార్థులు ముత్తు,మాదకద్రవ్యాలు, మొబైల్ ఫోన్స్ కి అలవాటు పడి గ్రౌండ్లకి దూరమయ్యారు ఒంటరితనానికి అలవాటు పడుతూ విద్యార్థులు సమాజం లో కలివిడిగా ఉండలేక చిన్న చిన్న విషయాలకు



ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భాలెన్నో ఉన్నాయన్నారు.కాబట్టి వివేకానంద,సుభాష్ చంద్ర బోస్ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు శరీరక దృఢత్వంతోనే మానసిక దృఢత్వం లభిస్తుందని అలాగే విద్యార్థి స్పోర్ట్స్ మెన్ స్పిరిట్ తో జీవితంలో గెలుపోటములు సహజమని కష్టపడితే ఫలితం తప్పక లభిస్తుందని ఇలా ప్రతి ఆట మనకు స్ఫూర్తి నిస్తుందని కావున ప్రతి విద్యార్థి పాల్గొని ఈ ఖేలో భారత్ అభియాన్ ని విజయవంతం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ కమల్ సురేష్ గారు, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మరియు విద్యానగర్ జిల్లా కన్వీనర్ హరి ప్రసాద్ గారు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పులి రేవంత్, హైదరాబాద్ మహానగరం ఎస్ ఎఫ్ ఎస్ కో కన్వీనర్, క్రిష్ మణి, మరియు విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు.

# వేల గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమంపై బస్తీల్లో ప్రచారం

**తెలంగాణ వీణ/తార్నాక:**

ఎస్సీ ఏబిసిడి వర్గీకరణను అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి7న ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన వేల గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరుతూ మాదిగ సంఘాల నేతలు బస్తీల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు బుధవారం తార్నాక మాదిగ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లాలాపేట చంద్రబాబునగర్ బస్తీలో ఇంటింటి ప్రచారం చేశారు. ఎమ్మార్పిఎస్ అధినేత మంద కృష్ణమాదిగ నేతృత్వంలో వర్గీకరణను సాదించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఇచ్చినప్పటికి ప్రభుత్వాలు ఎందుకు వర్గీకరణను అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఫిబ్రవరీ 7న నాటి భారీ సాంస్కృతిక కవుల, కళాకారుల, డప్పుల ప్రదర్శనకు మాదిగలు, మాదిగ ఉపకులాలు, ప్రజాస్వామిక వాదులంతా తరలి రావాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో పరమేష్, కిరణ్, నాగరాజు, రాజలింగం, గిరి, మల్లేష్, జంగం యాదగిరి. కుమార్ షాను, చంద్రబాబునగర్ బస్తీ నాయకులు మల్లారపు ప్రభాకర్, ఎం. గీతాదయాకర్రావు, గాయత్రి, మణేమ్మ తదితరులున్నారు.



# మల్క కొమరయ్యకు మద్దతుగా టీపియూఎస్

**తెలంగాణ వీణ, హైదరాబాద్ బ్యూరో :**

టీపియూఎస్ ఆధ్వర్యంలో ఇందూరు జిల్లా కేంద్రంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు మద్దతుగా సమావేశం నిర్వహించడం జరిగింది జిల్లా బిజెపి శాఖ తమ పూర్తి మద్దతు తెలుపుతుందని అలాగే ఉపాధ్యాయులు అందరూ మల్క కొమరయ్య గెలుపు కోసం కృషి చేస్తామని టీపియూఎస్ జిల్లా  కృష్ణవేణి జనరల్ సెక్రెటరీ బట్టు బద్రీనాథ్ ఆర్ఎస్ఎస్ సంఘ ప్రచారక్ శివకుమార్ జి, నగర కార్పొరేటర్లు ఆకుల శ్రీను, మాస్టర్ శంకర్, కృష్ణ, ప్రవళిక,శ్రీధర్, కిషోర్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.




# అర్హులందరికీ ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

## సిఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ

**హైదరాబాద్,జనవరి29(తెలంగాణ వీణ):**

రాష్ట్రంలో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇళ్లు, రేషన్ కార్డులను అర్హులందరికీ అందించకపోవడం దారుణమని కేంద్రవ మంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 70లక్షల మంది రైతులుంటే.. ఇప్పటివరకు 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయలేదని చెప్పారు. 10 లక్షల మంది వ్యవసాయ కూలీలుంటే నేటికీ 9 లక్షల 80 వేల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు ఎందుకు వేయడంలేదని ప్రశ్నించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంజయ్ లేఖ రాశారు.'40 లక్షల కొత్త రేషన్ కార్డులిస్తామని 42,267 మందిని మాత్రమే గుర్తించడం హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలు అర్హులైనప్పటికీ, నేటికీ ఒక్కరంటే ఒక్కరికి కూడా ఇంటిని నిర్మించకపోవడం సిగ్గు చేటు. ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర బ్జడెట్లో రూ.7 వేల కోట్లకుపైగా కేటాయింపులు చేసినా.. నయాపైసా ఖర్చు చేయకపోవడం దారుణం. ముఖ్యమంత్రే ఇచ్చిన హామీలనే అమలు చేయలేకపోతే.. మీ నేతృత్వంలో పనిచేసే అధికారులు ఏ విధంగా జవాబుదారీతనంతో పనిచేయగలరు?. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర సర్కార్ విఫలమైంది. ఇకనైనా అర్హులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇళ్లను అందించాలి' అని లేఖలో బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# పాక్ ఉగ్రవాదులతో వరంగల్ వాసికి లింక్

## జక్రియాను చెన్నైలో అరెస్ట్ చేసిన పోలీసులు

**వరంగల్,జనవరి29(తెలంగాణ వీణ):**

వరంగల్ లో ఉగ్రవాదుల కదలికలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. నగరానికి చెందిన వ్యక్తికి పాకిస్తాన్ ఉగ్రవాదులతో లింకులు ఉన్నట్లు పెద్దఎత్తున ఆరోపణలు గుప్పుమన్నాయి. ఉగ్రవాదుల కదలికల ప్రచారంతో వరంగల్లో తీవ్ర కలకలం రేగుతోంది. వరంగల్ జానిపీరీలకు చెందిన జక్రియాకు పాకిస్తాన్ టెర్రరిస్టులతో సంబంధాలు ఉన్నాయని నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ మేరకు అతన్ని చెన్నై ఎయిర్పోర్ట్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈనెల 25న శ్రీలంకకు వెళ్తుండగా.. జక్రియాను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, కొంతకాలంగా వరంగల్ శివనగర్ అండర్ బ్రిడ్జ్ వద్ద నిందితుడు జక్రియా బిర్యానీ సెంటర్ నడుపుతున్నట్లు తెలుస్తోంది.

# ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నా ఆగని ఘటనలు

## చరిత్రలో ఎన్నో తొక్కిసలాట సంఘటనలు - పుకార్లు, తొందరపాటు చర్యలతోనే తొక్కిసలాటలు

**ప్రయాగ్‌రాజ్,జనవరి29(తెలంగాణ వీణ):**

కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా పుణ్యస్నానాలు చేసేందుకు ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటెత్తారు. దీంతో బుధవారంతెల్లవారుజామున జరిగిన తొక్కిసలాటలో దాదాపు 20 మంది ప్రాణాలు కోల్పోయారు. మన దేశంలో గతంలో కూడా పర్వదినాలు, మేళాల సందర్భంగా పలుమార్లు దుర్ఘటనలు జరిగాయి. కొన్ని సందర్భాల్లో దాదాపు 200 మందికిపైగా చనిపోయిన ఘటనలు ఉన్నాయి. అతిపెద్ద ఉత్సవాల సమయంలో ప్రభుత్వాలు ఎంత అప్రమత్తంగా వ్యవహరించినా, కొన్ని సందర్భాల్లో ఈ ప్రమాదాలు పదేపదే చోటుచేసుకుంటూనే ఉన్నాయి. వీటిల్లో అత్యధికంగా వదంతులు, భక్తుల్లో భయాలు, కొందరు నాయకుల అత్యుత్సాహం వంటి వాటివల్లే ఇలాంటివి చోటుచేసుకొన్నాయి. దేశానికి స్వాతంత్య్రం వచ్చాక 1954లో తొలి కుంభమేళా జరిగింది. నాడు ఫిబ్రవరి 3వ తేదీన తొక్కిసలాట చోటుచేసుకొంది. దేశ చరిత్రలో జరిగిన పెను విషాదాల్లో ఇది ఒకటిగా నిలిచింది. ఈ ఘటనలో 800 మంది ప్రాణాలు కోల్పోగా.. 2,000 మంది గాయపడ్డారు. అది కూడా మౌని అమావాస్య నాడే చోటుచేసుకొంది. నాడు ఒక ఏనుగు అదుపుతప్పి దూసుకురావడంతో ఈ ఘటన చోటుచేసుకొన్నట్లు కథనాలు పేర్కొన్నాయి. 1986 ఏప్రిల్ 14న కుంభమేళా సందర్భంగా నాటి యూపీ సీఎం వీర్‌బహదూర్ సింగ్ తనతోపాటు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పార్లమెంట్ సభ్యులను తీసుకొని హరిద్వార్‌లో స్నానాలకు వచ్చారు. ఈ సందర్భంగా రద్దీని నియంత్రించలేకపోయారు. దీంతో తొక్కిసలాట చోటుచేసుకొని 200 మంది మరణించారు. 2003లో కుంభమేళా సందర్భంగా మహారాష్ట్రలోని నాసిక్‌లో గోదావరి నదిలో స్నానాలు చేయడానికి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారు. నాడు జరిగిన తొక్కి సలాటలో 39 మంది మరణించారు. 2013లో అలహాబాద్‌లో జరిగిన కుంభమేళాలో ఫిబ్రవరి 10వ తేదీన తొక్కిసలాట చోటుచేసుకొంది. ఒక ఫుట్ బ్రిడ్జ్ కూలిపోవడమే దీనికి కారణం. ఈ ఘటనలో 42 మంది మరణించారు. గతేడాది ఉత్తరప్రదేశ్‌లోని హాథ్రస్‌లో భోలేబాబా సత్సంగ్‌లో తొక్కిసలాట చోటుచేసుకొంది. దీనిలో 121 మంది ప్రాణాలు కోల్పోయారు. ఫుల్‌రాయ్ గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. దీనికి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈక్రమంలో బాబా పాదాల వద్ద ఉన్న మట్టిని తీసుకునేందుకు భక్తులు పోటీపడుతున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకొంది. 2013 అక్టోబర్ 13న మధ్యప్రదేశలోని రత్నఘడ్ మందిరంలో నవరాత్రి సందర్భంగా దాదాపు 1,50,000 మంది భక్తులు




వచ్చారు. అక్కడ ఓ వంతెన కూలిపోయే స్థితికి వచ్చిందనే వదంతులు రావడంతో.. ఒక్కసారిగా జనం పరుగులు తీశారు. ఈ సందర్భంగా తోపులాట చోటుచేసుకొంది. దీంతో 115 మంది ప్రాణాలు కోల్పోయారు. రాజస్థాన్‌లోని చాముండేశ్వరీ దేవి ఆలయంలో 2008 సెప్టెంబర్ 30న తొక్కిసలాట చోటుచేసుకొంది. దీనిలో 224 మంది ప్రాణాలు కోల్పోయారు. 420 మందికి పైగా గాయపడ్డారు. బాంబు పేలుడు భయాలు ఈ ప్రమాదానికి కారణమని అప్పట్లో కథనాలు వెలువడ్డాయి. 2008 ఆగస్టులో హిమాచల్‌ప్రదేశ్‌లోని నయనాదేవి ఆలయంలో తోపులాట చోటుచేసుకొని 145 మంది ప్రాణాలు కోల్పోయారు. నాడు కొండచరియలు విరిగిపడుతున్నాయన్న వదంతులే దీనికి కారణమని గుర్తించారు. మహారాష్ట్రలోని మంధరదేవి ఆలయానికి 2005 జనవరిలో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. నాడు ఆలయానికి వెళ్లే మెట్లు జారుడుగా ఉండటంతో ఒక్కసారిగా జనం ఒకరిపైకి మరొకరు పడ్డారు. ఈ సందర్భంగా 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి ఘటనలపై తక్షణ చర్యలతో పాటు, ముందు జాగ్రత్తలుతీసుకుంటున్నా ప్రమాదాలు ఆగడం లేదు. తాజాగా ప్రయాగ్ రాజ్ ఘటన కూడా ఇలాంటిదే.

# ఇస్రో ప్రయోగాలకు వందనం

## వందో రాకెట్ ప్రయోగం విజయవంతం-నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ రాకెట్-15

## హర్షాతిరేకం వ్యక్తంచేసిన ఇస్రో ఉద్యోగులు

**తిరుపతి,జనవరి29(తెలంగాణ వీణ):**

ఇస్రో వందో ప్రయోగం విజయవంతమైంది. శ్రీహకరి కోటలోని షార్ నుంచి జీఎస్ఎల్వీ రాకెట్-15 నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని రోదసిలోకి తీసుకెళ్లింది. భారత నావిగేషన్ వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్వీఎస్-01 ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగనతల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహపు నావిగేషన్‌ను వాడుకోవచ్చని ఇస్రో తెలిపింది. భారత్ తన మొదటి పెద్ద ఉపగ్రహాన్ని 1970, ఆగస్టు 10న శ్రీహరికోట నుంచి ప్రయోగించింది. ఇస్రో 99 ప్రయోగాలు చేయడానికి 46 ఏండ్ల సుదీర్ఘ కాలం పట్టింది. ఇప్పటివరకు ఇస్రో సాధించిన ప్రగతి వెనుక పలు తరాల శాస్త్రవేత్తల కృషి ఉన్నదని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం సంచాలకులు రాజరాజన్ మంగళవారం మీడియాకు తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూ అత్యుత్తమ అంతరిక్ష సంస్థగా ఎదిగిన ఇస్రో భారత అంతరిక్ష చరిత్రలో మరో మైలురాయిని సాధించింది. ఇస్రో తన వందో ప్రయోగాన్ని బుధవారం ఉదయం ప్రయోగించింది. శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ఉదయం 6-23 గంటలకు రాకెట్‌ని ప్రయోగించింది. రెండవ లాంఛ్ ప్యాడ్ నుంచి రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. ఇస్రో అభివృద్ధి చేసిన  నావిగేషన్ ఉపగ్రహాన్ని రాకెట్ నింగిలోకి మోసుకెళ్లింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున ఆర్బిట్‌లో ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలో ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇస్రోకి ఇది వందవ రాకెట్ ప్రయోగం. కాగా డాక్టర్ నారాయణన్ ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక ఇది మొదటి ప్రయోగం. కాగా ఈ ప్రయోగం విజయవంతమైంది. ఈ ఏడాది ఆరంభంలోనే నింగిలో రెండు ఉపగ్రహాలని డాకింగ్ ద్వారా రెండు కలిపి ఇస్రో సత్తా చాటింది. ఈ ఏడాది మరో రెండు డాకింగ్ ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపనుంది. అతిత్వరలో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. 27 గంటల 30 నిమిషాల కౌంట్ డౌన్ అనంతరం బుధవారం ఉదయం సరిగ్గా 6.23 గంటలకు ఈ-15 రాకెట్‌ని ప్రయోగించారు. రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున ఉ౼క్ష ఆర్బిట్‌లోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టింది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగుల్లో ఆనందం వెల్లివెరిసింది. భారత భూభాగంపై సముద్ర తీరానికి 1500



కి.మీ మేర మెరుగైన నావిగేషన్ సిస్టం అందుబాటులోకి తీసుకు రావడమే లక్ష్యం. అమెరికా తరహాలో జీపిఎస్, వ్యవసాయం, అత్యవసర సేవలు, విమానాల రవాణా, మొబైల్ లొకేషన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచ దేశాలకు మన దేశకీర్తిని ఇస్రో మరోసారి చాటింది. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వీ.నారాయణన్ మాట్లాడుతూ.. ప్రయోగం జరిగిన 19 నిమిషాల 10 సెకండ్ల రాకెట్ ప్రయాణం తరువాత ఉపగ్రహం కక్షలోకి చేరుకుందన్నారు. ఉపగ్రహం 10 ఏళ్ళ పాటు అంతరిక్షం నుంచి నావిగేషన్ సేవలు అందిస్తుందని, ఈ ప్రయోగ విజయం భారత దేశానికి ముఖ్యమైన మైలు రాయి అని ఆయన వ్యాఖ్యానించారు. ఇది ఇస్రో ప్రయోగించిన వందవ రాకెట్ కావడంతో ప్రత్యేకత సంతరించుకుందని.. ఇస్రో విశిష్ట ప్రయోగాల అభివృద్ధిలో సతీష్ ధావన్, ఏపీజే అబ్దుల్ కలామ్ అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు తన 100 ప్రయోగాల ద్వారా 548 శాటిలైట్‌లను కక్ష్యల్లోకి ప్రవేశపెట్టిందని డాక్టర్ వీ.నారాయణన్ పేర్కొన్నారు.

# సిద్ధి వినాయక ఆలయంలో డ్రెస్ కోడ్

**ముంబై,జనవరి29(తెలంగాణ వీణ):**

ముంబైలోని ప్రసిద్ధ సిద్ధి వినాయక ఆలయ నిర్వాహకులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు  డ్రెస్ కోడ్ తప్పనిసరి చేశారు. స్కర్ట్స్, శరీరం అంతా కనిపించేలా ఉండే దుస్తులు ధరించడంపై నిషేధం విధించారు. ఆలయానికి వచ్చే భక్తులు శరీరాన్ని కప్పిఉంచే సంప్రదాయ దుస్తుల్లో మాత్రమే రావాలని శ్రీ సిద్ధి వినాయక గణపతి ఆలయ ట్రస్ట్ స్పష్టం చేసింది. పొట్టి పొట్టి దుస్తులు, ప్యాంటు షర్ట్స్, చిరిగిన ప్యాంట్లు వంటి దుస్తులు ధరించి ఆలయానికి వచ్చే వారిని అనుమతించబోమని తెలిపింది. పూజల సమయంలో కొందరు అగౌరవంగా భావించే అభ్యంతరకరమైన దుస్తులు ధరించి రావడంపట్ల పలువురు భక్తులు ఆందోళన వ్యక్తం చేశారని ఆలయ అధికారులు తెలిపారు. వారి ఫిర్యాదుల మేరకు ఆలయ పవిత్రతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. భక్తులు తప్పనిసరిగా ఆలయ నియమ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# మొదటి విడతలో 72వేల ఇందిరమ్మ ఇళ్లు

## వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలన్న మంత్రి

**హైదరాబాద్,జనవరి29(తెలంగాణ వీణ):**

ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక నుంచి బిల్లుల చెల్లింపు వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్  సాంకేతికత వినియోగిస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. మొదటి విడతలో మంజూరైన 72 వేల ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఎలాంటి అక్రమాలు, అవినీతికి తావులేకుండా లబ్ధిదారులకు మేలు చేకూరేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపులను ఎక్కడి నుంచైనా నిరంతరం పర్యవేక్షించడానికి ఏఐని వినియోగించాలన్నారు. పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక కోసం ప్రత్యేక యాప్ ద్వారా సర్వే చేసినట్లు మంత్రి వివరించారు. మొబైల్ యాప్ సర్వే వివరాలను క్లౌడ్ ఆధారిత ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో సరిపోల్చి.. అనర్హులను గుర్తించాలని అధికారులకు సూచించారు. లబ్దిదారులకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# జడలు విప్పుతున్న అంతుచిక్కని వ్యాధి

## వాంతులు విరేచనాలతో పెరుగుతున్న రోగుల సంఖ్య-ఆస్పత్రలకు క్యూ కడుతున్న జనాలు

**పుణె,జనవరి29(తెలంగాణ వీణ):**

పూణెలో అంతుచిక్కని వ్యాధి రోజురోజుకీ జడలు విప్పుకుని వికృతంగా మారుతుంది. వాంతులు, విరుచనాలతో ఆస్పత్రుల్లో చేరుతున్న రోగులు క్రమంగా పక్షవాతం బారీన పడుతున్నారు. అయితే ఈ వ్యాధి ఎటునుంచి వ్యాపిస్తుందో ఇంత వరకు అధికారులు గుర్తించలేకపోయారు. దీంతో ఇప్పుడు సర్వత్రా ఆందోళన నెలకొంది. కొందరు నీటి ద్వారా అని చెబితే.. మరికొందరు పచ్చి మాంసం ద్వారా అని చెబుతున్నారు.. ఏడాది జనవరి మధ్యలో పూణేలోని కిర్కత్‌వాడి ప్రాంతానికి చెందిన 50 ఏళ్ల మహిళ పక్షవాతానికి గుర్రై పూణెలోని హాస్పిటల్‌లో చేరింది. పూణేలోని సిన్హాగడ్ రోడ్‌కు సమీపంలోని వారి టౌన్‌షిప్‌లో వారం రోజుల క్రితం డయేరియాతో బాధపడుతున్న మహిళ ఉన్నట్లుండి నడుం కింది భాగంలో తిమ్మిరి, చివరికి పక్షవాతానికి గురైనట్లు బాధిత మహిళ భర్త వైద్యులకు తెలిపాడు. ఆ తర్వాత టౌన్‌షిప్‌లోని మరో ముగ్గురు ఇదే లక్షణాలతో ఆసుపత్రిలో చేరారు. ఈ నలుగురు రోగులకు ఉఃౣా బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. మొదటి రోగి మల నమూనా పరీక్షలో క్యాంపిలోబాక్టర్ జెజుని అనే వ్యాధికారక బ్యాక్టీరియాను వైద్యులు గుర్తించారు. క్యాంపిలోబాక్టర్ జెజుని అనేది కలుషితమైన నీరు, పచ్చి పాలు, కలుషితమైన మాంసం ద్వారా వ్యాపించే బ్యాక్టీరియా. జనవరి నెలారంభం నుంచి ఇదే నగరంలో 110 గులియన్-బారే సింగ్రోమ్ అనుమానిత కేసులు నమోదయ్యాయి. పూణెకు చెందిన రోగి సోలాపూర్‌లో సింగ్రోమ్‌కు చికిత్స పొందుతూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కారణంగా ఆదివారం మరణించాడు. పూణేలో మరో 13 మంది రోగులు వెంటిలేటర్ సపోర్టుతో చికిత్స పొందుతున్నారు. మొత్తం రోగులలో 20 తొమ్మిదేళ్ల కంటే తక్కువ వయస్సున్న పిల్లలు కూడా ఉన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ద్వారా స్టూల్ శాంపిల్స్‌ను పరీక్షించిన 44 మంది రోగులలో, ఐదుగురికి క్యాంపిలోబాక్టర్ జెజుని ఇన్‌ఫెక్షన్లు ఉండగా, 14 మందికి నోరోవైరస్ ఉన్నట్లు కనుగొన్నారు. నోరోవైరస్ ఒక వ్యక్తి నుంచి మరొకరికి ప్రత్యక్షంగా తాకడం, గాలి ద్వారా వ్యాపిస్తుంది. రెండు వ్యాధికారకాలు జ్వరం, కడుపు నొప్పి, విరేచనాలు కలిగిస్తాయి. రెండు మూడు రోజుల తర్వాత ఈ లక్షణాలు తగ్గుతాయి. ఆ తర్వాత మూడు రోజులు లక్షణరహితంగా ఉంటారు. ఇది క్రమంగా తిమ్మిరిగా మారి పక్షవాతానికి దారి జీబీఎస్ వ్యాధిగా అభివృద్ధి చెందుతుందని.. ఇన్‌ఫెక్షియస్ వ్యాధుల నిపుణుడు డాక్టర్ అమిత్ ద్రావిడ్ తెలిపారు. సింగ్రోమ్‌లో రోగుల రోగనిరోధక వ్యవస్థ, నరాల కణాలపై దాడి చేస్తుంది. ఇది వ్యాధికారక జీవిని యాక్టివ్ చేయడం వల్ల పక్షవాతం, తిమ్మిరి, బలహీనతకు దారితీస్తుంది. ఇది రోగి ఒంట్లో రోజులు, సంవత్సరాలు కూడా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఇది మరణానికి కారణమవుతుంది. ప్రస్తుతం పూణేలో క్యాంపిలోబాక్టర్, నోరోవైరస్ ఇన్ఫెక్షన్ల వ్యాప్తి తీవ్రంగా ఉంది. జా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ స్టేట్స్ ప్రకారం.. క్యాంపిలోబాక్టర్ సోకిన ప్రతి వెయ్యి మంది రోగులలో ఒకరికి ఉఃౣా (ఉబీత్గి÷÷జీతిని-ఃజీససి ౣనిటసనీపి) సింగ్రోమ్ అభివృద్ధి అవుతుందని, అయితే నోరోవైరస్ విషయంలో ఈ మార్పు కాస్త అరుదుగా ఉంటుందని పేర్కొంది. అయితే క్యాంపిలోబాక్టర్, నోరోవైరస్ ఇన్ఫెక్షన్ల మూలాలు మాత్రం ఇంకా కనుగొనలేదని, ఆరోగ్య బృందాలు ప్రతిరోజూ ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తున్నాయని అధికారులు తెలిపారు. పూణేలో జనవరి 9న మొదటి కేసు నమోదైంది. ఆదివారం నాటికి 88 మంది రోగులు పూణే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, 15 మంది పక్కనే ఉన్న పింప్రి చించ్‌వాడ్‌లో, ఏడుగురు సమీప గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారిలో ఈ వ్యాధి లక్షణాలు కనిపించి నట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. పట్టణ నివాసాలు, గ్రామాలు, వ్యవసాయ భూమి, పౌల్ట్రీ ఫామ్‌లు ఉన్న ప్రాంతాల్లో అధిక కేసులు నమోదవుతున్నాయి. ఒక్క సింహగడ్ రోడ్‌లోని జీబీఎస్ రోగులలో అరవై శాతం మంది డయేరియాతో బాధపడుతున్నారని రాష్ట్ర ఆరోగ్య తెలిపింది. కలుషితమైన నీరు, బహుశా పౌల్ట్రీ ఫామ్‌లు మానవ నివాసాలకు దగ్గరగా ఉండటం వల్ల ఈ అంటువ్యాధులు వ్యాపిస్తున్నట్లు ఓ అధికారి అభిప్రాయపడ్డారు. క్యాంపిలోబాక్టర్ జెజుని సోకిన ప్రతి లక్ష మంది రోగులలో 0.3 మంది ఉఃౣాను అభివృద్ధి చెందుతుందని, పూణేలో ఇన్ఫెక్షన్లు లక్ష కంటే ఎక్కువ ఉండవచ్చని అధాకారులు భావిస్తున్నారు. ఎందుకంటే పూణెలో ఇప్పటికే పలు ఆస్పత్రుల్లో డయేరియాలో బాధపడుతున్న రోగులు ఇబ్బడిముబ్బడి గా ఉన్నారు. ప్రభావిత ప్రాంతంలోని 64,238 మందిని డోర్-టు డోర్ సర్వే చేయగా జనవరి 25 వరకు 124 అతిసార కేసులు గుర్తించారు. నగరం మొత్తంలో మరిన్ని కేసులు ఉండొచ్చని భావిస్తున్నారు. ఇక ఉఃౣా ఇన్ఫెక్షన్ల వ్యాప్తి నేపథ్యలో మహారాష్ట్ర ప్రభుత్వం ఉచిత వైద్యం అందించేందుకు ముందుకొచ్చిన సంగతి తెలిసిందే.

# 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

### తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

### 30న స్పీకర్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం

**న్యూఢిల్లీ,జనవరి29(తెలంగాణ వీణ):**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం ఈ నెల 30న జరగనుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడతల్లో జరగనున్నాయి. తొలి విడత సమావేశాలు 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతాయి. రెండో విడత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు జరుగుతాయి. ఈ మేరకు పార్లమెంటరీ బులిటెన్ విడుదలైంది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్-2025ను ప్రవేశపెడతారు. అదేరోజు ఆర్థిక సర్వేను ప్రవేశపెడతారు. అంతకుముందు రోజు రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్ధేశించి ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలకు ముందురోజు ఈ నెల 30న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాబోయే సమావేశాల్లో సభను సజావుగా నిర్వహించేందుకు అన్ని పార్టీలూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గతంలో సమావేశాలు జరిగిన తీరును ప్రస్తావించారు. రెండు సెషన్లలో పార్లమెంట్ సమావేశాల్లో గందరగోళం నెలకొంది. దాంతో పార్లమెంట్ ప్రతిష్ట దెబ్బతిందని, ఈ సమావేశాల్లోనైనా ప్రతిపక్ష నాయకులు, ఇతర ఎంపిలు చర్చల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షం సహకరిస్తేనే పార్లమెంట్ పని చేయడంతోపాటు చర్చలు జరుగుతాయన్నారు. ఈసారి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సమతుల్య బ్జడెట్‌ను ప్రవేశపెడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అధికార పక్షమే పార్లమెంట్‌ను స్తంభింపజేస్తూ? మంత్రి సుద్ధులు చెబుతున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

# ఆందోళన కలిగిస్తున్న ట్రంప్ నిర్ణయాలు

### ఉద్యోగుల సంఖ్యను తగ్గించే యత్నాలు

### బై అవుట్‌ను ప్రకటిస్తూ మెమో విడుదల

**వాషింగ్టన్,జనవరి29(తెలంగాణ వీణ):**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలు ఆందళన కలిగిస్తున్నాయి. తాజాగా అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ట్రంప్ సర్కారు బైఅవుట్‌ను ప్రకటించింది. ఈమేరకు ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి ఒక మెమో వెలువడింది. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమాణాలు, ప్రవర్తన, అనుకూలతలను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఒక ఈమెయిల్ 20 లక్షల మంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాల ను వదులుకొంటే ఎనిమిది నెలల జీతం ఇస్తారని అందులో పేర్కొన్నారు. ఫిబ్రవరి 6వ తేదీలోపు ఓ నిర్ణయానికి రావాలని దానిలో వెల్లడించారు. ఉద్యోగాలు మానేద్దామని అనుకొని ఆగిపోయినవారు దీనిని ఎంచుకోవచ్చు. కొవిడ్ తర్వాత చాలామంది ఉద్యోగులు రిమోట్ విధానంలో పని చేస్తున్నారు. తాజాగా వారు వారానికి ఐదు రోజులు ఆఫీసులకు రావాలని ట్రంప్ సర్కారు తేల్చిచెప్పింది. ఈ కార్యాలయాల్లో విధులకు హాజరుకావడం ఇష్టం లేని ఉద్యోగులు దీనిని ఎంచుకోవచ్చని చెబుతున్నారు. సుమారు 10-15శాతం మంది దీనిని ఎంచుకోవచ్చని భావిస్తున్నారు. ఇది విజయవంతంగా అమలైతే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకు తగ్గవచ్చని భావిస్తున్నారు. ఓవైపు ఫెడరల్ నిధులు, రుణాలను నిలిపివేసిన వేళ ఈ వార్త బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. చాలా స్థానిక సంస్థల ప్రభుత్వాలు, నాన్ ప్రాఫిట్ సంస్థలపై దీని ప్రభావం ఉండనుంది. గతేడాది చివరికి అమెరికాలో దాదాపు 30 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దేశం మొత్తం ఉద్యోగుల్లో ఇది 1.9శాతానికి సమానం. ప్యూ రీసెర్చి సెంటర్ లెక్కల ప్రకారం ఒక్కో ప్రభుత్వ ఉద్యోగి సగటున 12 ఏళ్లపాటు పని చేస్తాడు. తాజాగా ట్రంప్ ఆఫర్‌ను కొద్ది శాతం మంది ఆమోదించినా.. అది ప్రభుత్వ పాలన, ఆర్థికవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అనుభవం ఉన్న ఫుడ్ఇన్‌స్పెక్టర్లు, నీటి పరీక్షల విభాగం, వైమానిక రంగం, నిత్యావసర వస్తువుల రక్షణకు సంబంధించిన ఉద్యోగుల సంఖ్య తగ్గవచ్చని భావిస్తున్నారు. మరోవైపు అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఎంఎ÷-లాయిస్ అధ్యక్షుడు ఎవరెట్ కెల్లీ మాట్లాడుతూ దీనిని వాలంటరీ బైఅవుట్‌గానే చూడాలన్నారు.

# వరంగల్‌లో కలకలం రేపుతున్న ఉగ్రవాదుల కదలికలు

**వరంగల్,జనవరి29(తెలంగాణ వీణ):**

వరంగల్‌లో ఉగ్రవాదుల కదలికలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. నగరానికి చెందిన వ్యక్తికి పాకిస్తాన్ ఉగ్రవాదులతో లింకులు ఉన్నట్లు పెద్దఎత్తున ఆరోపణలు గుప్పుమన్నాయి. ఉగ్రవాదుల కదలికల ప్రచారంతో వరంగల్‌లో తీవ్ర కలకలం రేగుతోంది. వరంగల్ జానిపీరీలకు చెందిన జక్రియాకు పాకిస్తాన్ టెర్రరిస్టులతో సంబంధాలు ఉన్నాయని నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ మేరకు అతన్ని చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈనెల 25న శ్రీలంకకు వెళ్తుండగా.. జక్రియాను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, కొంతకాలంగా వరంగల్ శివనగర్ అండర్ బ్రిడ్జ్ వద్ద నిందితుడు జక్రియా బిర్యానీ సెంటర్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. అతనికి కొన్నేళ్లుగా పాకిస్తాన్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# యూజీసీ కొత్త నిబంధనలను వ్యతిరేకిస్తున్నాం

### రాష్ట ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్టారెడ్డి

**హైదరాబాద్,జనవరి29(తెలంగాణ వీణ):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ పోస్టుల నియామకాలు, పదోన్నతులు, ఉపకులపతుల ఎంపికకు సంబంధించిన తదితర అంశాలపై యూజీసీ జారీ చేసిన ముసాయిదాను వ్యతిరేకిస్తున్నట్లు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి బాలకృష్టారెడ్డి తెలిపారు. ఈ మేరకు తాజాగా ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. ఉపాధ్యక్షుడు పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల వీసీల నియామకాన్ని కేంద్రం తన చేతుల్లోకి తీసుకోవడం సరికాదన్నారు. 90 శాతానికిపైగా బడ్జెట్ ఇచ్చే రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర లేకుండా ఉపకులపతులను కేంద్ర ప్రభుత్వం ఎలా నియమిస్తుందని ప్రశ్నించారు. ప్రొఫెసర్‌గా కనీసం పదేళ్ల సర్వీస్ కూడా లేకుండా ఏ రంగంలోని వారినైనా వీసీగా నియమించేలా యూజీసీ నిబంధనలు మార్చడం సరికాదన్నారు. పదోన్నతులకు కేర్ జర్నల్లలో పరిశోధనా వ్యాసాలు ప్రచురించాలని గతంలో చెప్పిన యూజీసీ ఇప్పుడు దాన్ని ఎత్తివేయడం ఏంటని విమర్శించారు. వీటిపై అధ్యయనం చేసి, త్వరలో సీఎం రేవంత్‌రెడ్డికి నివేదిక అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ క్రమంలో అన్ని యూనివర్సిటీలు యూజీసీ నిబంధనలతో విభేదించాలని పిలుపునిచ్చారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు స్వశక్తిపై నిలబడేలా జాతీయ విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో సరికొత్త మార్పులకు ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. దీనిలో భాగంగా 2017లో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వృత్తి విద్య కోర్సులను మళ్లీ పట్టాలెక్కించే పనిలో పడింది కూటమి సర్కార్. వీటిని పాఠశాల స్థాయి నుంచే నేర్పిస్తే భవిష్యత్తులో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని భావిస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ పేరుతో పలు రంగాల్లో ప్రత్యేక శిక్షణగా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



# బడి పంతులుగా మారిన ఐటీడీఏ పీవో

**భద్రాచలం,జనవరి29(తెలంగాణ వీణ):**

ఐఏఎస్‌లు అంటే కార్యాలయాలకు పరిమితమయ్యేవారు గతంలో కానీ ఇప్పుడు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు కొందరు ఐఏఎస్‌లు, క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామం తిరుగుతూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకునేందుకు నిత్యం పర్యటనలు చేస్తున్నారు, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఐటీడీఏ పీవోలుగా విధులు నిర్వహించే ఐఏఎస్ లు పాలనపరంగా గిరిజనులతో మమేకం అవ్వాలి అప్పుడే వారి సాధకబాధకులు తెలుస్తుంటాయి, గతంలో కొందరు కార్యాలయాలకే పరిమితమవగా మరికొందరు తమ మార్కు చూపించి గిరిజనుల మననాలు పొందారు, ఆకోవకు చెందిన వ్యక్తి ప్రస్తుతం భద్రాచలం ఐటిడిఏ పిఓగా విధులు నిర్వహిస్తున్న రాహుల్ కూడా.. నిత్యం ప్రజల్లో తిరుగుతూ క్షేత్రస్థాయిలో గిరిజన ప్రాంతాలను పర్యవేక్షిస్తూ వారికి ఆర్థిక స్వాలంబన కలిగించేందుకు తన ఆలోచనలకు పందును పెడుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం ఏజెన్సీలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్. మొదటగా చిరుమళ్ళ ఆశ్రమ పాఠశాలలో తనిఖీ నిర్వహించిన ఆయన ఉపాధ్యాయుల బోధన తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయాల్లో ఉపాధ్యాయులు పాఠశాలలోనే ఉండి, పది పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. డైనింగ్ హాల్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకున్న పిఓ వచ్చే ఎండాకాలంలో డైనింగ్ హాల్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారు. అనంతరం వట్టం వారి గుంపులోని మరో గిరిజన పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించారు. వారితో కలిసి కూర్చుని బోర్డులపై రాయిస్తూ పాఠాలు ఎలా నేర్చుకోవాలో సూచించారు. వారితో ముచ్చటిస్తూ విద్యే మన తలరాతను మారుస్తుందని మంచిగా చదువుకోవాలని జీవితంలో ఒక ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.

# స్వయంభు శ్రీ వెంకటేశ్వర ఆలయంలో మాఘమాస ఉత్సవాలు

**తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రము శివారు ప్రాంతంలోని స్వయంభు శ్రీ వెంకటేశ్వర ఆలయంలో మాఘమాస పర్వదినం ఉత్సవాలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, అలంకరణ, ధూప దీపా నైవేద్య సమర్పణ కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. భక్తులు స్వామివారిని సందర్శించి గ్రామం పాడిపంటలతో విలసిల్లాలని మొక్కుకున్నారు. రైతులు ఎడ్ల బండ్లతో ట్రాక్టర్లతో ప్రదక్షిణ, కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వందలాది భక్తులకు అన్నదానం చేశారు. మండలంలోని రామలక్ష్మణ పల్లెలో పోతుగల్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జాతర వేడుకలు నేత్రపర్వంగా నిర్వహించారు.



# తిరుమల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**తెలంగాణ వీణ న్యూస్ ఆదిలాబాద్ :**


తిరుమల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్ గారి ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్,ఆర్టీసీ బస్టాండ్ లో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కమిటి సభ్యులు సామల రవి మని,రాజు యాదవ్,బండ సునీల్ కుమార్,కుర్ర రవీందర్,అయతీ సుమంత్,కుర్ర నరేష్,బండ మల్లికార్జున్,కూరపాటి శివమని,కనమే విష్ణు,అరిగేల రాకేష్,బండారి నరేష్,కౌశిక్ రెడ్డి,నక్క రవి తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల పిల్లలకు ఫిజియోథెరపి

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ కిషన్ నగర్ లోని భవిత సెంటర్లో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో బుధవారం దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించారు. ప్రతి బుధవారం నిర్వహించనున్న ఈ శిబిరాన్ని సద్వినియోగ చేసుకోవాలని ఎంఈఓ బట్టు రాజేశ్వర్ తెలిపారు. ప్రతి సంవత్సరం సర్వే ద్వారా దివ్యాంగులను గుర్తించి, వారికి చదువుతోపాటు వారంలో ఒకరోజు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ నిర్వహిస్తారని, తల్లిదండ్రులు తమ పిల్లలతో చిన్నపాటి వ్యాయామాలు చేయిస్తే చాలావరకు అంగవైకల్యం నయం చేయవచ్చుని డాక్టర్ అరుణ పేర్కొన్నారు. ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ టీచర్స్ ద్వారా చిన్నారులకు మెరుగైన సేవలు పరికరాలు అందిస్తున్నారని, దీంతో తమ బిడ్డల్లో వచ్చిన మార్పును చూసి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎంఈఓ తెలిపారు. రిసోర్స్ టీచర్ రాజనర్సయ్య, శోభా పాల్గొన్నారు.





# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి తిలక్ వర్మ..

## తొలిసారిగా టాప్-5కి వరుణ్ చక్రవర్తి



ఇంగ్లాండ్‌తో రాజ్‌కోట్ వేదికగా జరిగిన మూడో టీ20లో ఐదు వికెట్లు పడగొట్టిన భారత జట్టు లెగ్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఐసీసీ టీ20 ఇంటర్నేషనల్ ర్యాకింగ్స్‌లో టాప్-5కి చేరుకున్నాడు. ఏకంగా 25 స్థానాలు ఎగబాకి తొలిసారిగా ఐదో ప్లేస్‌కి చేరుకున్నాడు. అదే సమయంలో భారత స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్‌ని అధిగమించాడు. టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు.

### ఆ ఘనత సాధించిన మూడో భారత బౌలర్..

ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తి బంతితో అద్భుత ప్రదర్శన చేశాడు. అంతర్జాతీయ టీ20 కెరీర్‌లో రెండోసారి ఒక మ్యాచ్‌లో ఐదు వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా ఘనత సాధించాడు. దాంతో టీ20ల్లో భారత్ తరపున ఒకటి కంటే ఎక్కువసార్లు ఐదు లేదంటే అంతకన్నా ఎక్కువ వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు. ఇంతకు ముందు భువనేశ్వర్ కుమార్, కుల్దీప్ యాదవ్ ఈ ఘనత సాధించారు. 2018లో దక్షిణాఫ్రికా, 2022లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన టీ20ల్లో భువనేశ్వర్ ఐదు వికెట్లు తీశాడు. 2018లో ఇంగ్లాండ్, 2023లో దక్షిణాఫ్రికాపై కుల్దీప్ యాదవ్ వికెట్లు పడగొట్టాడు. వరుణ్ గతేడాది దక్షిణాఫ్రికాలో 17 పరుగులు ఇచ్చి ఐదు వికెట్ల కూల్చాడు.

### అగ్రస్థానానికి ఆదిల్ రషీద్

ఇంగ్లాండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ భారత్‌తో జరుగుతున్న సిరీస్‌లో బంతితో రాణించాడు. దాంతో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో మరోసారి అగ్రస్థానానికి చేరుకున్నాడు. రషీద్ 2023లోనూ అగ్రస్థానానికి చేరుకోగా.. తాజాగా వెస్టిండిస్ బౌలర్ అకిల్ హుస్సేన్‌ని అధిగమించి అగ్రస్థానానికి చేరాడు. 718 రేటింగ్ పాయింట్ల రషీద్ ఖాతాలో ఉన్నాయి. అకిల్ హుస్సేన్ రెండో స్థానంలో ఉండగా.. శ్రీలంక ఆటగాడు వనిందు హసరంగ మూడో స్థానంలో ఉన్నాడు. టీమిండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటి వరకు ఇంగ్లాండ్‌తో ఆడిన మూడు మ్యాచుల్లో 108 పరుగులు చేశాడు. ఇందులో ఓ హాఫ్ సెంచరీ ఉన్నది. దాంతో కెరియర్‌లో తొలిసారిగా ఐసీసీ ర్యాకింగ్స్‌లో రెండో స్థానానికి చేరుకున్నాడు. 832 పాయింట్లతో బ్యాటర్స్ ర్యాకింగ్‌లో రెండో స్థానానికి చేరాడు. ఇక ఆస్ట్రేలియా ఆటగాడు ట్రావిస్ హెడ్ 855 పాయింట్లతో నెంబర్ వన్‌గా కొనసాగుతున్నాడు.

### ఆల్ రౌండర్లలో పాండ్యా హవా..

ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో హార్దిక్ పాండ్యా జోరు కొనసాగుతున్నది. ప్రస్తుతం పాండ్యా నెంబర్ వన్‌గా కొనసాగుతున్నాడు. 255 పాయింట్లతో అగ్రస్థానాన్ని ఆక్రమించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో ఇప్పటి వరకు 50 పరుగులు చేయడంతో పాటు ఐదు వికెట్లు తీశాడు. అదే సమయంలో అక్షర్ పటేల్ టాప్-12లో కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు 17 పరుగులు చేసి ఐదు వికెట్లు తీశాడు.


# టెస్టుల్లో స్టీవ్ స్మిత్ 10,000 పరుగులు..

# 15వ బ్యాటర్‌గా రికార్డు

గాలే: అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ చరిత్ర సృష్టించాడు. టెస్టుల్లో పది వేల పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఆ ఘనతను అందుకున్న 15వ బ్యాటర్ అయ్యాడు. దీంతో ఎలైట్ క్రికెటర్ల జాబితాలో చేరాడతను. ఇండియాతో ఇటీవల జరిగిన టెస్టు సిరీస్ సమయంలో.. స్మిత్ పది వేల పరుగుల మైలురాయికి ఒక్క పరుగు దూరంలో నిలిచాడు. అయితే ఇవాళ శ్రీలంకతో ప్రారంభమైన టెస్టులో ఆ మైలురాయి దాటేశాడు.టెస్టుల్లో పది వేల రన్స్ చేసిన బ్యాటర్లలో 15వ ప్లేయర్‌గా నిలిచాడతను. ఆస్ట్రేలియా తరపున నాలుగవ బ్యాటర్ అయ్యాడు. గతంలో పది వేల రన్స్ చేసిన ఆసీస్ బ్యాటర్లలో రికీ పాంటింగ్(13,378), అలన్ బోర్డర్(11,174), స్టీవ్ వా(10,927) ఉన్నారు. టెస్టుల్లో లీడింగ్ రన్ స్కోరర్‌గా మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఉన్నాడు. అతను 15,921 రన్స్ చేశాడు.లంకతో జరుగుతున్న గాలే టెస్టులో.. తాజా సమాచారం ప్రకారం .. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 60 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 261 రన్స్ చేసింది. ఖవాజా 119, స్టీవ్ స్మిత్ 64 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.



# రైల్వేస్‌తో రంజీ మ్యాచ్‌కు వేగంగా సన్నద్ధమవుతున్న విరాట్ కోహ్లీ



భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దాదాపు 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ రంజీ మ్యాచ్ ఆడబోతున్నాడు. ఈ నెల 30న ఢిల్లీ , రైల్వేస్ జట్ల మధ్య ప్రారంభం కానున్న రంజీ మ్యాచ్‌లో.. కోహ్లీ ఢిల్లీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ నేపథ్యంలో రైల్వేస్‌తో రంజీ మ్యాచ్ కోసం వేగంగా సన్నద్ధమవుతున్నాడు. మంగళవారమే అరుణ్ జైట్లీ స్టేడియంలో నెట్ ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాడు.బుధవారం కూడా ఉదయాన్నే స్టేడియానికి చేరుకుని ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు. బ్యాటింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో ప్రాక్టీస్ చేస్తూ ఉత్సాహంగా కనిపించాడు. కోహ్లీ తీరు చూస్తుంటే చాన్నాళ్ల తర్వాత ఆడబోతున్న రంజీ మ్యాచ్ కోసం ఉవ్విళ్లూరుతున్నట్లు కనబడుతోంది. కోహ్లీ రంజీ మ్యాచ్ ఆడేందుకు సిద్ధం కావడంతో ఢిల్లీ టీమ్ మేనేజ్‌మెంట్ అతనికి కెప్టెన్సీ ఆఫర్ చేసింది. కానీ కోహ్లీ ఆ ఆఫర్‌ను తిరస్కరించాడు. యువ కెప్టెన్ ఆయుష్ బదోనీ కెప్టెన్సీలో ఆడేందుకే మొగ్గు చూపాడు.కాగా రంజీ ట్రోఫీ గ్రూప్-%ణ%లో ఢిల్లీ.. ఒక గెలుపు, రెండు ఓటములు, మూడు డ్రాలతో ఆరో స్థానంలో ఉన్నది. సౌరాష్ట్రతో జరిగిన గత మ్యాచ్‌లో ఢిల్లీ 10 వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఇండియన్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సౌరాష్ట్ర తరపున 12 వికెట్లు తీసి ఢిల్లీని దెబ్బకొట్టాడు. జడేజా తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు పడగొట్టాడు. కాగా 36 ఏళ్ల విరాట్ కోహ్లీ 2012 ఉత్తరప్రదేశ్‌లో తన ఆఖరి రంజీ మ్యాచ్ ఆడాడు. ఇప్పుడు మళ్లీ ఆడబోతున్నాడు.

# భవిష్యత్‌లో త్రిష మరింత రాణించాలి..

## ఎమ్మెల్సీ కవిత ఆకాంక్ష


హైదరాబాద్ : మహిళల అండర్-19 టీ20 ప్రపంచ కప్ టోర్నీలో రికార్డు సెంచరీతో చరిత్ర సృష్టించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభినందనలు తెలిపారు. ప్రపంచ స్థాయిలో త్రిష సత్తా చాటడం మనందరికీ గర్వకారణం. భవిష్యత్తులో త్రిష మరింత రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు.గత కొంతకాలంగా నిలకడగా రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష.. మలేషియాలో జరుగుతున్న అండర్-19 మహిళల ప్రపంచకప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. మంగళవారం స్కాట్లాండ్‌తో జరిగిన సూపర్ సిక్స్ పోరులో త్రిష (59 బంతుల్లో 110 నాటౌట్, 13 ఫోర్లు, 4 సిక్సర్లు) 53 బంతుల్లోనే శతకం బాది ఈ టోర్నీలో మొట్టమొదటి సెంచరీ చేసిన క్రికెటర్‌గా తన పేరును రికార్డుల పుస్తకాలలో సువర్ణాక్షరాలతో లిఖించుకుంది. త్రిషతో పాటు మరో ఓపెనర్ కమిలిని (42 బంతుల్లో 51, 9 ఫోర్లు) మెరవడంతో మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 208 పరుగుల భారీ స్కోరు చేసిన సంగతి తెలిసిందే.





# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..






30 గురువారం జనవరి 2025


# సినిమా

## ప్లీజ్ వారి ఫొటోలు తీయొద్దు : కరీనాకపూర్



సైఫ్ కరీనా కపూర్ పిల్లలు తైమూర్ అలీ ఖాన్, జహంగీర్ (జెహ్) అలీ ఖాన్‌ల ఫొటోలను తీయొద్దని కోరారు. స్కూల్‌కు వెళ్తున్న సమయంలో, బర్త్‌డే వేడుకల్లో, క్రీడా కేంద్రాల్లో ఇలా ఎక్కడ కనిపించినా వారి ఫొటోలు తీయొద్దని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా కరీనా, సైఫ్ అలీ ఖాన్ ఫొటోల కోసం కూడా వారి ఇంటి ముందు గుమిగూడొద్దని కోరింది. ఏదైనా మూవీ ఫంక్షన్‌లలో వారి ఫొటోలను తీసుకోవచ్చని పీఆర్ టీమ్ సూచించింది. సైఫ్ అలీఖాన్‌పై ఈ నెల 16న దాడిన జరిగిన విషయం తెలిసిందే. బాంద్రాలోని నటుడి నివాసంలో చోరీకి వచ్చిన దుండగుడు సైఫ్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో సైఫ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో నటుడిని కుటుంబ సభ్యులు లీలావతి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అక్కడ వైద్యులు సైఫ్‌కు శస్త్ర చికిత్స చేశారు. ఇటీవలే డిశ్చార్జ్ అయిన సైఫ్.. ప్రస్తుతం కోలుకుంటున్నారు. మరోవైపు ఈ దాడి ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## 15 ఏళ్ల తరువాత పిలుపు వచ్చింది : తాప్సీ



15 ఏళ్లలో తొలిసారి నాకు ఎంతో ఇష్టమైన దర్శకుడి సినిమా వేడుకకు ఆహ్వానం వచ్చిందని అన్నారు హీరోయిన్ తాప్సీ. తాజాగా ఆమె 'బ్యాడ్‌గర్ల్' అనే చిత్ర టీజర్ లాంచ్ వేడుకలో పాల్గొన్నారు. ఈ వేడుక చెన్నైలో జరిగింది. మరి తాప్సీ చెబుతున్న ఆ ఇష్టమైన దర్శకుడు ఎవరు? ఏంటా కథ? అనే విషయంలోకి వస్తే.. బాలీవుడ్ దర్శక నటుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'బ్యాడ్‌గర్ల్'. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చెన్నై నగరంలో జరిగిన వేడుకలో విడుదల చేశారు. గ్రాస్‌రూట్ ఫిల్మ్ కంపెనీ పతాకంపై తెరకెక్కిన ఈ మూవీకి బాలీవుడ్ సంగీత దర్శకుడు అమిత్ త్రివేది స్వరాలు సమకూర్చారు. ఈయన తమిళ చిత్రానికి సంగీతం అందించడం ఇదే తొలిసారి. దర్శకుడు వెట్రిమారన్ వద్ద 'వడ చెన్నై', 'విచారణై' వంటి సినిమాలకు అసిస్టెంట్‌గా పనిచేసిన వర్షా భరత్ ఈ సినిమా ద్వారా దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. 'కమింగ్ ఆఫ్ ఏజ్ ఫ్యామిలీ డ్రామా'గా రూపొందిన ఈ మూవీలో ప్రధాన పాత్రను అంజలి శివరామన్ పోషించగా.. శాంతిప్రియ, హృద్ హారూన్, టీజే అరుణాచలం, శరణ్య రవిచంద్రన్ తదితరులు ఇతర పాత్రలలో నటించారు. ప్రస్తుతం ఈ సినిమా తుదిదశ చిత్రీకరణ జరుపుకుంటోంది.

## సినిమాకు ఎంట్రీ ఇస్తున్న సైఫ్ కొడుకు

### హీరోయిన్‌గా శ్రీలీల..?



బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇబ్రహీం బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చాడు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహర్. సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్ట్ పెడుతూ.. ఇబ్రహీంని బాలీవుడ్‌కి పరిచయం చేయ బోతున్నాను అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా ఇన్‌స్టాలో ఒక పోస్ట్ పెట్టాడు. 12 ఏండ్ల క్రితం ఇబ్రహీం అలీఖాన్ తల్లి అమృత (సైఫ్ అలీఖాన్ మొదటి భార్య)ని మొదటి సారి నేను కలిశాను. తనను డింగి అని పిలవడం నాకు అలవాటు. అమృత మా నాన్నతో కలిసి ధర్మ ప్రొడక్షన్స్‌లో 'దునియా' అనే సినిమా చేసింది. ఈ సినిమా తర్వాత మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తనతో కలిసి చైనీస్ డిన్నర్ చేయడం.. జేమ్స్ బాండ్ సినిమా చూడడం.. ఇప్పటికి మర్చిపోలేను. మేము కలిసిన సెకండ్ టైంలోనే నన్ను స్వంత మనిషిలా చూసుకుంది. సైఫ్‌ని నేను మొదటిసారి ఆనంద్ మహింద్రా ఆఫీస్‌లో కలిశాను. ఆ తర్వాత ఈ ఫ్యామిలీతో మంచి రిలేషన్ ఏర్పడింది. సినిమా అనేది వీరి రక్తంలోనే ఉంది. త్వరలోనే మీ ముందుకు ఇబ్రహీం అలీఖాన్‌ని పరిచయం చేయబోతున్నాను. అప్పటివరకు వెయిట్ చేయండి అంటూ కరణ్ జోహర్ రాసుకోచ్చాడు. నటి శ్రీలీలతో కలిసి ఇబ్రహీం అలీఖాన్ రెస్టారెంట్‌లో నుంచి బయటికి వచ్చిన ఫొటోలు ఇటీవలే వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఇబ్రహీం డెబ్యూ మూవీలో హీరోయిన్‌గా శ్రీలీల నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## వయస్సు సమస్యే కాదు : ప్రగ్యా జైస్వాల్

మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది జబల్ పూర్ సుందరి ప్రగ్యా జైస్వాల్. ఆ తర్వాత వరుణ్ తేజ్‌తో నటించిన కంచె సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటించిన లెజెండ్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇటీవలే మరోసారి బాలకృష్ణతో కలిసి డాకుమహారాజ్‌లో మెరిసింది ప్రగ్యా జైస్వాల్. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సీనియర్ హీరో బాలకృష్ణతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయడం, నటీనటుల మధ్య ఏజ్ గ్యాప్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది ప్రగ్యా జైస్వాల్. ఆయన ఒక లెజెండ్, బాలకృష్ణ పేరు చెప్పగానే నాకు పాజిటివిటీ అనే పదం గుర్తొస్తుంది. ఆయన దగ్గర నుంచి నేర్చుకోవాల్సిన విషయాలు చాలా ఉన్నాయి. బాలకృష్ణ అందరినీ ఒకేలా గౌరవిస్తారు.. చాలా మంచి మనిషి. పాత్రకు తగ్గట్టుగా యాక్టర్లను సెలెక్ట్ చేస్తారు తప్ప వారి వయస్సును చూసి సినిమా అవకాశాలివ్వరంది. నా పాత్రకు వందశాతం న్యాయం చేశానా..? లేదా అనేదే ఆలోచిస్తాను. నా దృష్టిలో వయస్సు అనేది అసలు సమస్యే కాదు. అఖండలో మా ఇద్దరినీ స్క్రీన్‌పై చూసి షాకయ్యానంటూ చెప్పుకొచ్చింది. డాకు మహారాజ్ థియేటర్లలో విడుదలైనప్పటి నుంచి అంతా నన్ను డాకు మహారాణి అని పిలుస్తున్నారు. ఆ పాత్రకు ప్రేక్షకులు అంతలా కనెక్ట్ అయ్యారు. ఒక నటిగా ఇది నాకెంతో సంతృప్తినిచ్చే విషయమంది ప్రగ్యా జైస్వాల్. ఈ భామ బాలకృష్ణతో మరోసారి అఖండ 2 సినిమాలో కూడా నటిస్తోంది.



## తండేల్ అంచనాలకు చేరుకుంటుందా..?

సాయి పల్లవి కుర్రకారులో ఈ పేరుకు ఉన్న క్రేజ్, పాపులారిటీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన 'ఫిదా' చిత్రంతో నాయికగా పరిచయమైన ఈ అందాల తార తొలిచిత్రంతోనే యువ ప్రేక్షకులను ఆకట్టుకుంది. భానుమతి ఒక్కటే పీస్, హైబ్రీడ్ పిల్ల అంటూ తొలిచిత్రంలో సందడి చేసిన సాయి పల్లవి.. మొదటి సినిమాతోనే వచ్చిన క్రేజ్‌ను ఎప్పుడూ క్యాష్ చేసుకోవాలనుకోలేదు. సినిమాల విషయంలో చాలా సెలెక్టివ్‌గా తన మనసుకు నచ్చిన కథలనే చేసుకుంటూ వెళుతుంది. అందుకే ఈ కథానాయికకు తెలుగు నాట కూడా ఇంత క్రేజ్, నానితో నటించిన ఏమ్‌సీఏ, ఇటీవల వచ్చిన 'అమరన్' చిత్ర విజయాల్లో సాయి పల్లవి మ్యాజిక్ వర్కవుట్ అయ్యిందనే చెప్పాలి. ముఖ్యంగా 'అమరన్' చిత్రానికి ఎటువంటి పబ్లిసిటి లేకపోయినా, కేవలం సాయి పల్లవి క్రేజ్‌తోనే ఆ చిత్రం తమిళంలో కంటే తెలుగులోనే ఎక్కువ వసూళ్లను సాధించింది. ఇక తాజాగా ఈ క్రేజీ నాయిక నటిస్తున్న చిత్రం 'తండేల్'. నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి చందు మొండేటి దర్శకుడు. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 7న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి ఈ రోజు బజ్ రావడానికి సాయి పల్లవి కూడా ఓ ముఖ్య కారణం. తెలుగులో ఆమెకున్న క్రేజ్ ఖచ్చితంగా ఈ చిత్రం మంచి ప్రారంభ వసూళ్లు సాధించడానికి ఉపయోగపడుతుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు. మంగళవారం విడుదలైన ఈ చిత్రం ట్రైలర్‌లో నాగచైతన్య, సాయి పల్లవి మధ్య కెమిస్ట్రీ కూడా చూడ ముచ్చటగా ఉంది. ట్రైలర్ కూడా ఆసక్తికరంగా ఉంది. ఇక సాయి పల్లవి మ్యాజిక్ ఈ చిత్రానికి ఎలాగు ఉంది. కాబట్టి తప్పకుండా ఈ చిత్రం మంచి ప్రారంభ వసూళ్లు సాధిస్తుందని, సాయి పల్లవి ఛరిష్మా, మ్యాజిక్ ఈ చిత్రానికి ప్లస్ అవుతుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written